
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 27, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## 28న యాదగిరిగుట్టకు సిఎం కేసీఆర్ రాక



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** 28వ తేదిన జరిగే శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవానికి సిఎం కేసీఆర్ దంపతలతో పాటు మాజీ సిఎం చంద్రబాబునాయుడు, ప్రముఖ హీరోలు చిరంజీవి, పవన్‌కళ్యాణ్, ఇంకా కొంత మంది ప్రముఖులు యాదగిరిగుట్టకు హాజరయ్యే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఆలయ ఉద్ఘటన అనంతరం జరిగే మొదటి వార్షిక బ్రహ్మోత్సవం కావడంతో ప్రముఖులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని వారు తెలుపుతున్నారు.

# కొలిక్కిరాని రుణమాఫీ



- నిధుల సర్దుబాటుకు తలలు పట్టుకుంటున్న అధికారులు
- అన్నదాతలకు గుదిబండగా మారిన బ్యాంకు రుణాలు
- బ్యాంకుల్లో జమకు నోచుకోని వడ్డీరాయితీ నిధులు

**గుండాల,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** అసెంబ్లీ సాక్షిగా చట్టసభల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీ నేరవేరక ముచ్చటగా మూడేళ్ల కాలం గడిచిపోతుంది. నేటికి రుణమాఫీ వ్యవహారం కొలిక్కిరాక.. అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు తలలుపట్టుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. వాస్తవంగా రెండవసారి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తొలి సంతకం రుణమాఫీ నిధుల సర్దుబాటు ఫైల్ పైనే పెడుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి 2018లో టిఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారలోకి వచ్చింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ప్రభుత్వం పడరాని పాట్లు పడుతున్నట్లు కనిపిస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు 2014 ఏప్రిల్ 1నుంచి డిసెంబర్ 11,2018 లోపు 1 లక్ష రుపాయలలోపు పొందిన పంటరుణాలను మాఫీ చేస్తున్నట్లు ఫిబ్రవరి 23,2019న నిర్వహించిన అకౌంట్ బడ్జెట్‌లో అసెంబ్లీ సాక్షిగా 4విడతలుగా మాఫీ చేస్తామని ప్రకటించి నేటికి రూ.35వేల లోపు పంట రుణాలను మాత్రమే మాఫీ చేసినట్లు అధికారులు గణాంకాలు వెల్లడిస్తున్నా అచరణలో మాత్రం రూ.25వేల లోపు తీసుకున్న అనేక రైతుల రుణాలే మాఫీకి నోచుకోని సంఘటనలు సైతం లేకపోలేదు. ఇదిలా ఉంటే 2014లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 2018 లోపు రుణమాఫీ నిధులను 4విడతలుగా మాఫీ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

2 లో..



2లో...

## న్యాయ చట్టాలపై అవగాహన కలిగియుండాలి

### రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పి.నవీన్‌రావు

**డిండి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** న్యాయచట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్‌లో నిర్వహించిన న్యాయ సేవల సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ద్వారా ప్రభుత్వం చేసిన చట్టాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని, గ్రామీణ ప్రాంత ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ మహిళలకు అవసరమన్నారు.

## సరిహద్దులు దాటుతున్న అక్రమాలు



- యథేచ్ఛగా గంజాయి, పీడిఎస్ బియ్యం అక్రమ రవాణా
- కాసులు కురిపిస్తున్న అక్రమ దందాలు
- గంజాయి విక్రేతను పట్టుకొని గుట్టుగా వదిలేసినట్లు వదంతులు..?

2లో...

**దామరచెర్ల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** జిల్లాలో అదొక అంతర్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతం. సరైన నిఘా లేకపోవడం... అధికారులు మామూళ్ల మత్తులో నిర్లక్ష్యం వహిస్తుండటం అక్రమ దందారాయుళ్లకు పట్టపగ్గాలు లేకుండా చేస్తుంది. పిడిఎస్ అక్రమ రవాణాదారులకు ఆ మార్గం ఒక వరదాయిని కాగా గంజాయి వ్యాపారులకు రాచమార్గంగా మారిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.




# న్యాయ చట్టాలపై అవగాహన కలిగి యుండాలి

మొదటి పేజీ తరువాయి...

చట్టాలపై అవగాహన వుంటేనే మన చుట్టూ వున్న సామాజిక రుగ్మతలు, సమస్యలను పరిష్కరించు కోవచ్చున్నారు. మండల స్థాయి నుండి మండల న్యాయ సేవాధికారసంస్థ, జాతీయస్థాయి వరకు జాతీయ న్యాయసేవాధికార సంస్థలు పేదలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కోర్టుకు రాక ముందే ప్రీలిటి గేషన్‌దశలోనే కేసులు పరిష్కారం అవుతున్నాయన్నారు. కోర్టుకు రాక ముందే వివాదాలు సెటిల్ కావడం సమయం, డబ్బు అవుతుందన్నారు. ఆర్థికస్తోమత లేని వారికి లాయర్‌ను ఏర్పాటుచేసి కోర్టులో కేసు వాదించేందుకు కూడా సహాయ పడ నున్నట్లు తెలిపారు. నేరం నమోదు కాబడి జైళ్ల లో మగ్గుతున్న వారికి, ట్రయల్ స్టేజి లో, బెయిల్ గ్రాంట్, అప్పీల్ చేసేందుకు కూడా సహాయం అందించనున్నట్లు తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రత్యేకంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో దేవరకొండచుట్టూ పక్కల ప్రాంతంలో బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు ఎక్కువ గా జరుగుతున్నవన్నారు. గర్భవతి అయిన తర్వాత కష్టాలు వస్తాయని పుట్టక ముందే ఆడ శిశువు అని తెలుసుకుని చంపడంసరి కాదని, శిశువు ను కనడం భగవంతుడు ఇచ్చిన వరం అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సరైన వసతులు, వేతనం కల్పించాలని కార్మిక చట్టాలు, వయోవృద్ధుల సంరక్షణ కు వయో వృద్ధుల సంరక్షణచట్టంలు ఎన్నో చట్టాలు వున్నాయని, న్యాయ సేవాదికార సంస్థ ద్వారా న్యాయ సదస్సులు నిర్వహించి చట్టాల పై అవగాహన కలిగించ నున్నట్లు తెలిపారు. వ్యవసాయంపై ఆధారపడిన వారు ఎక్కువగా ఉన్నారని, రాబోయే రోజుల్లో భూమి సంబంధిత హక్కుల సమస్యలు పరిష్కారం చేసుకునేలా, నకిలీ విత్తనాలు వలన మోసపోతే ఎం చేయాలి తదితర సమస్యల పై గ్రామ స్థాయిలో అవగాహన కలిగించేందుకు ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థినులు చుట్టూ వున్న సమస్యలు పై తల్లి దండ్రులకు అవగాహన కలిగించాలని ధైర్యంగా సమస్య ఎదురు కోవాలని, ప్రభుత్వం ఉచిత విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందన్నారు. విద్యార్థినులు, అంగన్‌వాడి టీచర్‌లతో మాట్లాడి వారు గమనించిన సమస్యలు, ఎలా స్పందించారు అన్న విషయంపై న్యాయమూర్తి ముఖాముఖి సంభాషించి తెలుసుకున్నారు. కేవలం చట్టాల ద్వారానే కాకుండా మనలో మార్పు రావాలన్నారు. రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిపాలన ప్రజలకు చేరువ చేయడానికి ప్రభుత్వం 33 జిల్లాలను ఏర్పాటు చేసిందని అదేవిధంగా స్థాయి కొట్టు ప్రజలకు సత్వర నయం అందించేందుకు జ్యుడిషియల్ జిల్లాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. నిత్య జీవితం లో ప్రతిరోజూ ఎదురయ్యే సమస్యలు పరిష్కారానికి చట్టాలపై అవగాహన అవసరమన్నారు. ఉదాహరణకు అధిక కరెంట్ బిల్ వస్తే ఏం చేయాలి వినియోగదారుల రక్షణ చట్టం ధర వినియోగదారుల ఫోరం లో రక్షణ పొందవచ్చున్నారు. ప్రాజెక్టు నిర్మాణాల వల్ల భూమి కోల్పోయిన వారికి పరిహారం ఉపాధి కల్పించేందుకు కూడా చట్టాలు ఉన్నాయన్నారు. చిరు వ్యాపారం చేసుకునే వారికి కూడా వెండింగ్ జోన్ ఏర్పాటుచేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని చట్టాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్రభుత్వం శాఖల ద్వారా అందుతున్న పథకాల గురించి, సేవల గురించి జిల్లాలో పర్యవేక్షణ చేస్తుందని అన్నారు. సుప్రీం కోర్ట్ ప్రధాన ప్రధాన న్యాయమూర్తి సుప్రీం కోర్టు, హై కోర్ట్ తీర్పులను మాతృభాష లో అనువదించాలని వినూత్న కార్యక్రమం 12 భాషల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టి నట్లు, ఇందులో తెలుగు కూడా వున్నట్లు తెలిపారు. దీనిపై కమిటీ నియమించారని ఈ కమిటీలో నేను, హై కోర్ట్ న్యాయమూర్తి నవీన్ రావు



గారు సభ్యులుగా వున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా 40 శాతం అనువాదం అయిందన్నారు. టెక్నాలజీలో వస్తున్న మార్పులను ఉపయోగించి కోర్టు లో జరిగే వాదనలను లైవ్ స్ట్రీమింగ్ స్మార్ట్ ఫోన్లో వీక్షించే అవకాశం వారం రోజుల క్రితం మొదలైందని ఆయన తెలిపారు. ధ్రువ తెలుగు మహా పాపమని ఆయన అన్నారు పిల్లలను సంరక్షణం చేయలేని పరిస్థితిలో బదులువేయాలనుకుంటే పిల్లలను అప్పగించాలని ప్రభుత్వమే వారి బాధ్యతలు చూసుకుంటుందని తెలిపారు. దేశంలో 140 కోట్ల వుందని, భిన్న మతాలు, భిన్న కులాలు వున్న దేశం లో ప్రభుత్వం ఒక్కటే చేయలేదని, ప్రతి ఒక్కరూ హక్కుల తో పాటు బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. బాల్య వివాహాలు చేయ వద్దని, తల్లి దండ్రుల పోషణ పిల్లల బాధ్యత అని అన్నారు. చెట్లు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యత అని, చెట్ల నాటడం పండగ లాగా నిర్వహించి ఇంటి గ్రామంలో చెట్లు నాటాలని అన్నారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్‌క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతం లో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, బాల్య వివాహాలు, చట్ట బద్దత లేకుండా దత్తత ఇవ్వడం, భూ సమస్యలు ఉన్నాయని అన్నారు. పుట్టిన శిశువు పోషించనీ పరిస్థితి వుంటే ప్రభుత్వం నిర్వహిస్తున్న దత్తత కేంద్రంలో శిశువు ను అప్పగించాలని అన్నారు. చట్ట ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి దత్తత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎంతో మంది దత్తత కోసం దరఖాస్తులు చేసుకుని వేచి ఉన్నారన్నారు. అబార్షన్‌లు చేయడం చట్ట విరుద్ధం అని అన్నారు. ప్రభుత్వం 2015 ముందు పోడుసాగులో వున్నా వారికి పట్టాలు అంద చేయ నున్నట్లు, అడవులు నరికి వేయ వద్దు అని, అతి తక్కువ అటవీ విస్తీర్ణం వున్న జిల్లాల్లో నల్గొండ కూడా వుందన్నారు. ప్రభుత్వం ద్వారా భూముల సమస్యలు, బాల్య వివాహాల నిరోధానికి తీసుకుంటున్న చర్యలు వివరించారు. జిల్లా ఎస్.పి.అపూర్వరావు మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు అల్ట్రా స్కానింగ్ నేరమని, చట్ట రీత్యా చర్యలు, జైలు శిక్ష వుంటుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నరని, ఉన్నత స్థానం లో వుండే మహిళలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్ జడ్జి బి.ఎస్.జగ్జీవన్‌కుమార్, దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.రమాశంకర్, దేవరకొండ మండల న్యాయ సేవాధికార సంస్థ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.రవీందర్ తదితరులు ఉన్నారు. తొలుత జిల్లాలోని చింత మండలం సాయి సన్నిధిని సందర్శించారు. గోశాలలో గోపూజ నిర్వహించారు. సాయి సన్నిధి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. తర్వాత దేవరకొండ మున్సిఫ్ కోర్ట్ ను సందర్శించారు. న్యాయ సదస్సు తర్వాత జిల్లా కోర్ట్ నల్గొండలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# కొలిక్కిరాని రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి...

ఆర్థిక సంక్షోభవంలో కూరుకపోయిన వ్యవసాయరంగానికి జవసత్వాలు కల్పించేందుకు ఎన్నివేల కోట్ల నిధులైన ఇస్తాం.. అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే పంట రుణాలను మాఫీ చేస్తా..అంటూ నేతలు ఇచ్చిన హామీలమాటలు నీటి మూటలుగానే మిగలడంతో సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. కాగా రైతు బంధు నిధులు సైతం నేటీకి కొంత మంది రైతుల ఖాతాల్లో జమచేయలేదు. గతంలో రుణమాపీ చేసిన నగదును బ్యాంకు ఖాతాల్లో జమచేయడానికి సుమారుగా 30 నెలల కాలం పట్టింది. ఈ మధ్యకాలంలో సదరు రుణాలకు చెల్లించాల్సిన వడ్డీ భారం రైతుల పేరిట బ్యాంకుల్లో వేలాడుతూనే వచ్చింది. 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అగస్టు31, 2014లోపు రూ.1లక్షలోపు తీసుకున్న పంట రుణాలను పూర్తిగామాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించి అందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీచేసింది. మాఫీ చేస్తానన్న రూ.లక్షరుపాయలను 15అక్టోబర్2014న 25శాతంచొప్పున, 25అగస్టు2015న మరో 25శాతం, 31అగస్టు2016న 12.5శాతం, 23డిసెంబర్2 016నమరో 12.5శాతం, మిగిలిన 25శాతం నిధులను 28మే2017 నరైతులఖాతాల్లో జమచేసింది. అగస్టు31, 2014 నుంచి మే 2017 మధ్య కాలంలో బ్యాంకులో పేరుకపోయిన రుణమాఫీ వాయిదాలకు చెల్లించాల్సిన వడ్డీలు బ్యాంకుల్లోనే రైతులపై పడింది. దీనికి తోడు బ్యాంకుల నుంచి లక్షలోపు పంట రుణాలు పొంది నిర్థిష్ట గడువులోపు చెల్లిస్తే వడ్డి భారం మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బ్యాంకులకు చెల్లించాల్సి ఉంది. ఇందులో 3శాతం వడ్డీని కేంద్రం ప్రభుత్వం నిర్ణీతగడువులోపు రైతుల ఖాతాల్లో జమచేసేందుకు నిధులను విడుదల చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి వడ్డీ నిధులను గత కొంతకాలంగా చెల్లించకుండా నిలిపివేయడంతో వడ్డిలేని పంటరుణాల పంపిణీ గాడీతప్పినట్లయింది. ఈవడ్డీ భారం సైతం రైతులే భరించుకోవాల్సిన దుస్థితి దాపురించింది. ఇదిలా ఉండగా ప్రభుత్వం రెండవసారి అధికారంలోకివచ్చి నాలుగేళ్లు గడిచిపోతున్న ప్రకటించిన రుణమాఫీ వ్యవహారం నేటికి స్పష్టత రాకపోవడంతో తీసుకున్న రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇదిలా ఉండగా గత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.1లక్ష లోపు పంటరుణాలను పొందిన రైతుల రుణాలను మాఫీ చేసి రెగ్యులర్ తీసుకున్న పంటరుణాలను తిరిగి చెల్లించిన రైతులకు ప్రోత్సాహకం కింద రూ.5వేల అర్థిక సహాయం అందించి. వ్యవసాయ రైతాంగానికి అర్థిక జవసత్వాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్టం ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ వ్యవహారం 4ఏళ్లు గడిచిపోతున్న నేటీకి స్పష్టతకు రాలేకపోతుండడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. మరికొద్ది నెలలో అసెంబ్లీ ఎన్నికలు వస్తాయని ప్రచారం జరుగుతుండడంతో రుణమాఫీ నిధులపై పెట్టుకున్న అశలు రోజురోజుకు సన్నగిల్లుతున్నాయి. ఇదిలా ఉండగా ఇప్పటికే 25లోపు పంట రుణాలను మాఈ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నా నేటీకి ఏ రైతుకు రుణమాఫీనిధులు మాపీ జరిగినాయో బ్యాంకర్లు సైతం వెల్లడించకుండా ఎందుకు గోప్యత పాటిస్తున్నారో అర్థం కావడంలేదని పలువురు రైతులు వాపోతున్నారు. తీసుకున్న పంటరుణాలు మాఫీ అవుతాయని కొండంత అశతో ఎదురు చూసిన అశలు ఆడియాశలుగానే మిగిలిపోతుండడంతో తీసుకున్న రుణాలు ఏలా చెల్లించాలోనని తీవ్ర మనోవేదన గురవుతున్నారు. వాస్తవంగా ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో ఉమ్మడి జిల్లా పరిధిలోని డిసిసిబి బ్యాంకులు సుమారుగా 93వేల705 మంది రైతులకుగాను సుమారుగా రూ.337 కోట్ల నిధులు జమ కావాల్సి ఉంది. గుండాల మండలంలో ఒక్క సహకార సంఘం పరపతి కేంద్రం పరిధిలోనే 1652 మంది రైతులకు చెందిన పంట రుణాలు సుమారుగా 7కోట్ల 8లక్షల 86వేల 150 రుపాయలు పూర్తిగా మాఫీ జరగనున్నాయి. అదే యదాద్రి భువనగిరి జిల్లాలో 20747 మంది రైతులకు చెందిన సుమారుగా 65 కోట్ల పంటరుణాలు మాఫీ జరగనునా న్నయి. ఉమ్మడి జిల్లాలో డిసిసిబి బ్యాంక్ పరిధిలో43608 మంది రైతులు 25వేల లోపు పంటరుణాలు పొందిన వారు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో అనేకమంది రైతులకు రుణమాపీ నిధులు జమకాలేదు. యదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా లక్షా 50వేల మంది రైతులకు రూ.800 కోట్ల నిధులు రుణమాఫీ నిధుల కింద విడుదల కావాల్సి ఉంది. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రుణమాఫీ వ్యవహారం పై స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసి ఏకకాలంలోపంటరుణాల మాఫీనిధులను రైతుల ఖాతాల్లో జమచేసి అన్నదాతలకు అపన్నహస్తం అందించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

## గోవర్ధనగిరి దారునిగా శ్రీలక్ష్మీనరసింహుడు





**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరవ రోజు ఆదివారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారు గోవర్ధనగిరి దారుని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తిరువీధి సేవ ఉత్సవం జరిగింది. ప్రధానార్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీ నరసింహాచార్యులు, ఈవో గీత, చైర్మన్ నరసింహామూర్తి, డీఈఓ దోర్భల భాస్కర శర్మ, ఏఈఓలు గట్టు శ్రవణ్‌కుమార్ గుప్త, గజ్వేల్ రమేష్‌బాబు, సూపర్డెంట్ సురేందర్‌రెడ్డి, ఇతర ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం శ్రీ స్వామి వారు సింహ వాహన సేవలో ఊరేగారు. ఆలయ అధికారులు అర్చకులు, ఉద్యోగులు, భక్తులు ద్వానాల మధ్య ఈ కార్యక్రమం సాగింది.

# సరిహద్దులు దాటుతున్న అక్రమాలు

మొదటి పేజీ తరువాయి...

ఇటీవల స్థానిక పోలీసులు ఒక గంజాయి విక్రేతను అదుపులోకి తీసు కొని రాజకీయ ఒత్తిళ్ల వంకతో అందిన కాడికి దండుకొని గుట్టుచప్పుడు కాకుండా వదిలివేశారనే ఆరోపణలు వ్యక్త మవుతునా న్నయి. ఇప్పటిక ఆ సరిహద్దు పోలీస్‌స్టేషన్ అడిగినంత ఇస్తే చాలు ఏకంగా పోలీస్ వాహనంలోనే అక్రమ సరుకు చేరవేస్తూ పట్టుబడి రెండు తెలుగు రాష్ట్రాలలో గొప్ప గుర్తింపు తెచ్చుకోవడం గమనార్హం. వివరాలలోకి వెళి తే గతంలో అక్రమారు కల పట్ల సింహాస్వప్నంగా ఉండే జిల్లా పోలీస్‌బాస్ ఉండటంతో అక్రమదందాలన్నీ చాప కి ంద నీరులా కొనసాగేవి. అయన బదిలీపై వెళ్లడంతో కిందిస్థాయి అధికారులు రెచ్చిపోయి అక్రమదందాలకు పచ్చజెండా ఊపేశారు. ఆ ంధ్రాకు చెందిన బియ్యం వ్యాపారులు కనీవినీ ఎరుగని భారీ మొత్తాలలో నెలవారీ మామూళ్లు ఇచ్చి రేయింబవళ్లు పీడిఎస్ బియ్యాన్ని విచ్చలవిడిగా రవాణా చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కాలంలో జిల్లాకు కొత్త బాస్ రావడం, కఠినంగా వ్యవహరిస్తుండటంతో అక్రమార్కులు తమ రూట్ మార్చి వారబందీ విధానాన్ని అమలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. వారంలో ఒకరోజు నిల్వ చేసిన పిడిఎస్ బియ్యాన్ని రేయింబవళ్లు విచ్చలవిడిగా తరలిస్తున్నారని ఈ విషయం నిఘా వర్గాలు కనిపెట్టేలోపు స్తబ్దుగా వ్యవహరిస్తూ తిరిగి మరుసటి వారం సెలవుదినాన్ని చూసుకొని పని కానిస్తున్నట్లు ఇదంతా స్టేషన్ సిబ్బంది కనుసన్నలలోనే జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తునా న్నయి. ఇక సమీపంలోని భారీ పరిశ్రమ వద్ద పక్క గ్రామానికి చెందినఓ వ్యాపారి చికెన్‌షాప్ ముసుగులో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు జరుపుతుండటంతో సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారని సదరు వ్యాపారి రాజకీయ నేపథ్యంఉన్న కుటుంబం కావడంతో అధికార పార్టీ పెద్ద ఒకరు రంగంలోకిదిగి వదిలిపెట్టేయాలంటూ వలయాధికారిని రంగంలోకి దించారని అదే సమయానికి డివిజన్ బాస్, జిల్లా బాస్‌లు బదిలీలు కొనసాగుతుండటంతో ఇక తమకే ఇబ్బంది లేదనుకున్న సదరు అధికారులు అందిన కాడికి గుంజుకొని స్వామికార్యం...స్వ(హా)కార్యం నెరవేర్చారని ఎలాంటి కేసులు లేకుండా గుట్టుచపుడు కాకుండా వదిలివేశారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో తిరిగి చాపకింద నీరులా గంజా యి విక్రయాలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సరిహద్దుపై పూర్తిగా దృష్టి సారించి అక్రమాలను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## గుండెపోటుతో ఎంపిడీఓ మృతి

మోతె, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



మోతె ఎంపిడీఓ వేమిరెడ్డి శంకర్‌రెడ్డి(61) ఆదివారం ఉదయం ఆయన స్వగ్రామం ఖమ్మం జిల్లా మధిర మండలం సిరిపురంలో గుండెపోటుతో మృతి చెందారు. 2017 సంవత్సరం నుండి మోతె ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్నారు. స్వగ్రామంలో ఉప్పలమ్మ పండగ జరుపుకునేందుకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. అక్కడ గుండెపోటుకు గురయ్యారు. కాగా 28న స్వచ్ఛంద విరమణ పొందనున్న ఆయన ఆ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసుకొని శనివారం ప్రజాప్రతినిధులకు, సహ ఉద్యోగులకు ఆహ్వానాలు పంపుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎంపిడీఓ పార్థివదేహానికి ఎంపీపీ ముప్పాని ఆశ, జడ్పిటీసీ పి. పుల్లారావు, మండల సర్పంచులు ఎంపీటీసీలు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, మండల పరిషత్ ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది నివాళులర్పించారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

తుంగతుర్తి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపాక సాయిబాబా అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ప్రజా భరోసా బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో మాత్రమే గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది శూన్యం అన్నారు. రెండో విడత దళిత బంధుని గొర్రెల పంపిణీ వెంటనే చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఏడు సంవత్సరాల క్రితం ప్రారంభించి ఎందుకు పూర్తి చేయలేదు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శక్తి కేంద్ర ఇంచార్జి అంతయ్య, మల్లెపాక వీరయ్య, నాగరాజు, వెలుగు సైదులు, వీరభద్రయ్య, వార్డు మెంబర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి భవిష్యత్తును పెంపొందించుకోవాలి

ఆలేరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:




విద్యార్థులు మంచి భవిష్యత్తును పెంపొందించుకోవాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్‌లు అన్నారు. ఆదివారం భజరంగ్ యూత్ అసోసియేషన్ వార్షికోత్సవం సందర్భంగా ఆలేరు నియోజకవర్గ స్థాయిలో గత వారం ఎస్ఆర్ కళాశాలలో నిర్వహించిన, టాలెంట్ టెస్ట్‌లో విద్యాసాగర్, ప్రవీణ్, చెస్‌లో మృదుల్, శశికాంత్, క్యారంలో శ్రీవిద్, నవదీప్‌లు, విజేతలకు బహుమతులు ప్రదానం చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ యూత్ అధ్యక్షులు సీస శివ, అయిలి శివ, రుద్రదేవి సందీప్, మొరిగాడి వంశీ, సందీప్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటాం

తుంగతుర్తి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



పార్టీ కోసం పనిచేస్తూ మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మల్లెపాక పూలమ్మకు తన భర్త ప్రమాదంలో చనిపోయినందున ఆమెకు 2 లక్షలు పార్టీ ఇన్సూరెన్స్ భీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, సర్పంచ్ విజయ్, నాయకులు సింహాద్రి, అయోధ్య, లింగయ్య, ఉప్పలయ్య తది తరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో మార్చి 1,2,3 తేదీలలో గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయండి

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నిరంతరం పనిచేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తానే వాగ్దానాలు అమలు కోసం రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ సోమవారం మండల పరిధిలోనే మేఘ తండా, దుబ్బ తండా, న్యూ బంజర హిల్స్, జానారెడ్డినగర్, తండాలలో మహాసభ పోస్టర్లను విడుదల చేస్తూ ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 1,2,3 తేదీలలో మిర్యాలగూడలో జరుగు గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం మండల నాయకులు జగపతి, శంకర్, నెహ్రూ, వెంకన్న, సైదా, బిమ్లా తదితరులు పాల్గొన్నారు.

## కోచింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి: కమలాకర్

ఆలేరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ పరిసర ప్రాంత విద్యార్థులకు గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశం కోసం ఎంట్రన్స్ టెస్ట్‌కు ఆలేరులో కోచింగ్ ఇస్తున్నట్లు కోచింగ్ నిర్వాహకులు కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు నెలలుగా కోచింగ్ సెంటర్‌లో 180 మంది కోచింగ్ తీసుకుని 161 మందికి పైగా సీట్లు సాధించి వాళ్ల భవిష్యత్ తీర్చిదిద్దడానికి కృషి చేశామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మార్చి 6 తేదీ వరకు అడ్మిషన్లు తీసుకుంటామని తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

తుంగతుర్తి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన అనంతుల మల్లమ్మ కుటుంబ సభ్యుల్ని ఆదివారం గ్రామ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు పదివేల రూపాయలు, క్వింటా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోలేపాక పరమేష్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి గుండగాని దుర్గయ్య, గ్రామశాఖ అధ్యక్షులు గుండగాని శ్రీనివాస్, వార్డు నెంబర్లు గుండగాని శ్రీహరి, గుండగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వేముల హరిప్రసాద్‌కు ఓయూ డాక్టరేట్

### వరికుప్పల వెంకన్న అభినందనలు

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



వడ్డెరల సామాజిక జీవితంపై తొలి చారిత్రక పరిశోధన చేసిన సూర్యాపేటకు చెందిన వేముల హరిప్రసాద్‌కు ఓయూ డాక్టరేట్ లభించింది. హరిప్రసాద్ మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన ఆచార్య ఎం. వెంకటేశ్వరరావు, కళాశాల ఆచార్యులు అధ్యాపకులు, తల్లిదండ్రులు, తన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ సాధించిన హరి ప్రసాద్‌ను వడ్డెర సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు వరికుప్పల వెంకన్న, పాటు స్నేహితులు కుటుంబ సభ్యులు అభినందించారు.

## కోతుల దాడిలో మహిళకు గాయాలు

ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామానికి చెందిన నిమ్మల అనసూర్య అనే మహిళ తన ఇంట్లో బట్టలు ఉతుకుతుండగా, కోతుల గుంపు వచ్చి దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. చుట్టుపక్కల వారు వచ్చి కర్రలతో వెలగొట్టడంతో పరారయ్యాయి. గాయాలైన అనసూయను సూర్యాపేట ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అనసూర్యకుక గత 3 నెలలక్రితం కూడా కోతులు దాడి చేసి గాయపరిచాయి. గతంలో ఇదే గ్రామంలో మెట్టు లింగమ్మ 70 వృద్ధురాలు కోతుల దాడిలో మృతి చెందింది.

## ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం

నకిరేకల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



యన్‌టిఆర్ ట్రస్ట్ భవన్ యందు జరిగిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ మండల పట్టణ అధ్యక్షుల సమావేశంలో నారాచంద్రబాబు నాయుడు జాతీయ అధ్యక్షులు, తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్, ముఖ్య అతిథులుగా పాల్గొని ఇంటింటికి తెలుగుదేశం పార్టీ అనే కార్యక్రమం చేపట్టాలని గతంలో తెలుగుదేశం చేసిన అభివృద్ధిని తెలియజేయాలని తెలుగు దేశం పార్టీకి తెలంగాణలో మళ్లీ పూర్వ వైభవము తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మా భువనగిరి పార్లమెంట్ కమిటి అధ్యక్షులు శ్రీ కుందారపు కృష్ణాచారి ఇంటింటికి తెలుగుదేశం పార్టీ మెటీరియల్ కిట్లు పంపిణీచేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్యగారు, నార్కట్‌పల్లి మండల పార్టీ అధ్యక్షులు బందారపు శివరాం ప్రాసాద్, ఉపాధ్యక్షుడు లింగాల యాదయ్య, ప్రధాన కార్యదర్శి చింతరాజు, చింత లక్ష్మణ్, నకిరేకల్ నుండి మంగళపల్లి మాజి సర్పంచ్ అంతటిరాములు గౌడ్, కట్టంగూర్ మండలం నుండి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, కేతేపల్లి మండల ప్రధాన కార్యదర్శి దోనాల వెంకట్‌రెడ్డి, రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి పోశబోయిన నర్సిహ్మ తదితరులు పాల్గొని ఆయా మండలాలకు సంబంధించిన ఇంటింటికి తెలుగుదేశం మెటీరియల్ కిట్ల బ్యాగులను ఆదుకోవటం జరిగినది

## కుక్కల దాడిలో మేకలు మృతి

చిట్యాల టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



కుక్కల దాడిలో మేకలు మృతి చెందిన ఘటన చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన రైతు చీర భిక్షం తన నివాసం వద్దనున్న పశువుల పాకలో కట్టేసిన నాలుగు మేకలపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. దీంతో ఆ మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. వీటి విలువ సుమారు రూ. 25వేలు ఉంటుందని రైతు భిక్షం తెలిపారు.

# ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు

బీబీనగర్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)

బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు, గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ చైర్మన్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి 60వ జన్మదిన వేడుకలను ఆదివారం గూడూరులోని జయ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు సందర భంగా కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు ఎనలేని సేవలు అందించిన భువనగిరి నియోజకవర్గంలోని ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తల సేవలను గుర్తించి వారికి గూడూరు నారాయణ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ప్రశంసా పత్రాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లల చదువులకు గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటామని, గతంలో నాయి బ్రాహ్మణులకు, రజక వృత్తిదారులకు వృత్తి పనిముట్లు అందించినట్లు తెలిపారు. నిరుపేద చేనేత కార్మికుల కష్టాలను చూసి వారికి నూతన ఆసు యంత్రాలను ఫౌండేషన్ ద్వారా అందించామని,



ప్రస్తుతం పిఎస్ఆర్ కోచింగ్ సెంటర్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్స్ ఉద్యోగాల కోసం సిద్ధమౌతున్న వారికి ఉచిత శిక్షణ, వసతి కల్పించడంతో 80 మంది అభ్యర్థుల్లో 270 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారన్నారు. భువనగిరి నియోజక వర్గంను అభివృద్ధి చేశామన్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిపై ప్రజల్లో నమ్మకం పోయిందని, అనేక గ్రామాల్లో సరైన రోడ్లు లేక ప్రజలు, గర్భిణీ స్త్రీలు, రోగులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, ఒక్క నిరు పేద కుటుంబానికి అయినా డబుల్ బెడ్ రూం ఇచ్చిన దాఖలాలు లేవని, నిరుద్యోగ భృతి, దళిత బంధు పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. శేఖర్‌రెడ్డికి సొంత వ్యాపారాలపై ఉన్న ప్రేమ భువనగిరిపై లేదన్నారు. పిల్లాయిపల్లి కలువ పరిస్థితి పట్టించుకున్నది లేదన్నారు. ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు గత కొన్ని సం.రాలుగా కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రత లేక చాలీ చాలని వేతనాలతో జీవనం సాగించడం దారుణమన్నారు. ప్రధాని మోడీ, బండి సంజయ్‌ల నాయకత్వంలో ఇంకా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సిద మౌతున్న అభ్యర్థులు, బిజెపి నాయకులు పాశం భాస్కర్, పడమటి జగన్ మోహన్‌రెడ్డి, వేముల అశోక్, వడ్డేపల్లి శ్రీనివాస్‌గౌడ్, చిక్క కృష్ణ, పోతోళ్ల శ్యామ్‌గౌడ్, శివకుమార్, గూడూరు నరోత్తరెడ్డి, సుర్కంటి జంగారెడ్డి, కసగోని సత్యం, సతీష్, భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

# ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద బుక్స్ పంపిణీ

తిరుమలగిరి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)



తిరుమలగిరి మండలంలోని మాలిపురం గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి హిందు జ్ఞానవేదిక సూర్యపేట ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వ హించారు. ప్రబోధ యోగీశ్వరులు రాసిన అధ్యాత్మికతవెయ్యి రకాల త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచ రణ చేసి భగవద్గీతలోని సంఖ్య యోగంలో శ్రీకృష్ణుడు చెప్పిన మొదటి శ్లోకంలో జ్ఞానమును గ్రహించే చరాచర ప్రకృతి గురించి ప్రస్తావించి విషయాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు సత్యమైన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత భగవద్గీత చదవడంతో అనేక విషయాలు తెలుస్తాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధన సేవాసమితి సూర్యపేట జిల్లా అధ్యక్షులు బుద్ధ వీరయ్య, భవాని, ఉమ, అశోక్, వీరయ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న టెండర్ కం బహిరంగ వేలం

మఠంపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో కిరాణ జనరల్ అండ్ ఫ్యాన్సీ సామాగ్రి అమ్ముకొనుటకు, క్యాంటీన్ నిర్వహణకు, పూలు అమ్ముకొనుటకు, కొబ్బరిచిప్పలు పోగుచేసుకొనుటకు ఈనెల 28న ఆలయ ప్రాంగణంలో టెండర్‌కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొం డ నవీన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిరాణ జనరల్ అండ్ ఫ్యాన్సీ రూ.3లక్షలు, క్యాంటిన్ నిర్వహణకు రూ.25వేలు, పూలు అమ్ముకొనుటకు రూ.50 వేలు, కొబ్బరిచిప్పలు పోగు చేసుకొనుటకు రూ.25వేలు మట్టపల్లి శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి పేర యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హుజూర్‌నగర్ బ్రాంచ్ నందు నగదు చెల్లుబాటు అగునట్లుగా డిడిలు తీయాలని కోరారు. టెండర్ కంవేలంలో పాట దక్కించుకున్న వారు సంవత్సరంపాటు పైన ఉదహరించిన వాటి నిర్వహణకు హక్కు పొందుతారని ఆయన తెలిపారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యని ర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభా చార్యులు, బదరీనారాయణచార్యులు,లక్ష్మీ నర్సింహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డెర కులస్థులకు గుట్టలను ఇవ్వాలి

తిరుమలగిరి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)

వడ్డెర కులస్థులకు గుట్టలను వారి హక్కుగా ఇవ్వాలని వడ్డెర సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా సంఘం అధ్యక్షులు వరికుప్పల వెంకన్న అన్నారు. కొండలను తొలిచి శ్రమజీవనం చారిత్రక ఆధారాలతో ఆవిష్కరించిన వడ్డెరలకు కొండలను తొలిచే హక్కు కల్పించాలని వారన్నారు. వడ్డెరలు రాజకీయ స్థితిగతులను తన పరిశోధనల ద్వారా వెలుగులోకి తెచ్చారన్నారు. ఈ కార్య క్రమంలో ఓయు డాక్టర్ హరిప్రసాద్, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావుతోపాటు వారి కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజిరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త :



టిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి తండ్రి యాళ్ల రాజిరెడ్డి అడ్వకేట్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి,పిఆర్టీయు రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపెల్లి ఆనందరావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ,ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాజం,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మహేష్,రాష్ట్ర కార్యదర్శి అనీల్‌రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లింగారెడ్డి, మల్యాల, ధర్మపురి, మల్లాపూర్ బాధ్యులు రత్నాకర్‌రావు,రాజేందర్‌రెడ్డి,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలు పంపిణీ

తిరుమలగిరి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)




లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సాయిబాబా గుడి వద్ద భక్తుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. దాత సుంకి వీరస్వామి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షు దు జలగం రామచంద్రంగౌడ్, ప్రధాన కార్యదర్శి అయిత శ్రీను, కోశాధికారి సురేష్‌కుమార్, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# షోటోకాన్ 8వ తెలంగాణ స్టేట్ కరాటే టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవం

నకిరేకల్, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త):

కరాటే అసోసియేషన్ ఆఫ్ నకిరేకల్ అంతటి సోములు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన షోటోకాన్ 8వ తెలంగాణ స్టేట్ కరాటే టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవంలో అతిథిగా పాల్గొని మెడల్స్ మరియు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ పధానోత్సవంలో మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్ దైద రవీందర్, గాజుల సుకన్య శ్రీనివాస్, యండి. యూసుఫ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, ప్రమోద్ కుమార్, మహేష్, పందిరి సతీష్ తదితరులు ఉన్నారు.

# వేముల ప్రసాద్‌కు ఓయు డాక్టరేట్

తిరుమలగిరి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)

వడ్డెర సామాజిక జీవితంపై తొలి చారిత్రక పరిశోధన చేసిన సూర్యపేట జిల్లాకు చెందిన వేముల ప్రసాద్‌కు ఓయు డాక్టరేట్ లభించింది. కొండలను పగలేసి, బండలను తొలిచేసి శ్రమ జీవన సౌందర్యాన్ని చారిత్రక ఆధారాలతో ఆ విష్కరించిన పరిశోధన విద్యార్థి వేముల ప్రసాద్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేసిందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్రలో ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఈ అవకాశం దక్కిందన్నారు. పరిశోధన పూర్తి చేసి సమర్పించిన పరిశోధన గ్రంధాన్ని పరిశీలించిన ఓయు ఎగ్జామినేషన్ అధికారులు హరిప్రసాద్‌కు చరిత్ర విభాగంలో పిహెచ్‌డి పట్టా ప్రదానం చేసిందని చెప్పారు.

# రాజిరెడ్డికి నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్

జగిత్యాల,(ప్రభాతవార్త :



పిఆర్‌టియు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి తండ్రి అడ్వకేట్ రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్.వెంట నాయకులు సమిండ్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గూడూరు నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు

వలిగొండ, (ప్రభాతవార్త :



బిజేపీ రాష్ట్ర నాయకులు, గూడూరు నారాయణరెడ్డి జన్మదినాన్ని పురస్క రించుకుని ఆదివారం సీనియర్ నాయకులు మాటూరి శివకుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబోలు జంగయ్య, మైసోళ్ల రమేష్, గుండా సందీప్, మచ్చగిరి, సోమ శ్రవన్, శిష్టి సాయి, జంపాల భార్గవ్, బుంగమట్ల, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నృసింహాలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉంది

### హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి

ధర్మపురి, ప్రభాతవార్త :

లక్ష్మీనరసింహస్వామి తమ ఇలవేల్పు అని, నృసింహాలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి అన్నారు. ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం ముందు ఆమెకు పోలీసు అధికారులు గౌరవ వందనం చేశారు. అనంతరం దేవాలయంలోకి రాగానే అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఆలయంలోకి ఆహ్వానించారు. దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ఆమె పేరుతో ప్రత్యేక



పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి శేషవస్త్రాన్ని అందించారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఈవో శ్రీనివాస్‌లు స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసా దాన్ని పంపిణీ చేశారు. దర్శనం అనంత రం న్యాయమూర్తి మాట్లాడుతూ తన స్వగ్రామం ధర్మపురి పక్కనే గల తిమ్మాపూర్ గ్రామమని, తన తండ్రి జువ్వాడి సూర్య రావు గతంలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి చైర్మన్‌గా విధులు నిర్వహించారని, నర సింహస్వామి తమ ఇంటి దైవమని పేర్కొన్నారు. తన వృత్తిపరంగా న్యాయ పరమైన సేవలు ఎల్లవేళలా అందించే ఒదుకు తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందింది

### - పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

ఎలిగేడు,ప్రభాతవార్త :

తొమ్మిదేళ్ల టీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలను టీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం ఎలిగేడు మండలం ర్యాకల్‌దేవ్‌పల్లి, రాములపల్లి గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు విజ్ఞన్న కార్యక్ర మంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ ఎలిగేడు మండలం ఏర్పడి 22 ఏండ్లు గడుస్తున్న అభివృద్ధి జరగలేదన్నారు. విద్యార్థులు పై చదువుల చదవాలన్న జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల ఎందరో విద్యార్థులు చదువులు మానేశారని అన్నారు. ఎలిగేడులో పోలీస్ స్టేషన్ ఎలిగేడ్‌లో 50 పడగల ఆసుపత్రి కోసం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. రైతులకు త్రీఫేస్ కరెంటు అందక పొలాలు ఎండిపో తున్నాయని అయినా పాలకులు పట్టిం కోవడం లేద న్నారు. రాముల పల్లి, ర్యాకేల్‌దేవ్ పల్లి గ్రామాల ప్రజలు భూ సమస్యలపై తొమ్మిదేళ్లుగా ఎమ్మా ర్వో ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న ఏ అధికారి పట్టించుకోవడం లేదని స్థానిక ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లిన పట్టించు కోవడంలేదని విమ ర్శించారు. దళితుల ఓట్ల కోసమే దళిత బంధు ప్రకటించి గ్రామాల్లో ప్రజల మధ్య గొడవలు పెట్టిస్తు న్నారని గ్రామనికి ఒక్కరికి ఇస్తే ఎన్ని సంవత్సరాల్లో అందరికీ దళిత బంధు అందుతుందో ప్రజా ప్రతినిధులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు రాక నిరుద్యోగ యువత ఆత్మహత్య చేసుకున్న ప్రభుత్వం ఖాళీలు ప్రకటించి చేతులు ఉలుపు కుంటుందే తప్ప, ఏ నిరుద్యోగులకు ఉద్యో గాలు రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, సుల్తాన్‌పూర్ సర్పంచ్ వెంకటేశ్వరరావు, ప్రకాష్‌రావు, ఉపసర్పంచి కే వెంకటేశ్వరరావు, దుగ్యాల సంతోష్ ‌రావు, పుత్యాల రమేష్, సంజీవరెడ్డి, నర్సేని సుధా కర్‌రెడ్డి, అబ్బాయి గౌడ్, వన్నాల రాములు, కొమ్ము శ్రీనివాస్, దీల్పుల కొమురయ్య, బండి కొము రయ్య, కిషోర్, రాయలింగు, అమ్ముల రమేష్, అమ్ముల శ్రీనివాస్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తపాల ఉద్యోగులంతా సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలి

### ముగిసిన తపాల ఉద్యోగుల యూనియన్ సర్కిల్ సమావేశాలు

### తెలంగాణ సర్కిల్ సెక్రటరీ ఎం.మధుసూదన్‌రావు

మానకొండూర్, ప్రభాతవార్త :

తపాల ఉద్యోగులంతా సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలని ఆల్‌ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ పోస్టు మెన్, ఎంటీఎస్ తెలంగాణ సర్కిల్ కార్యదర్శి ఎం.మధు సూదన రావు పిలుపు నిచ్చారు. కరీంనగర్ జిల్లా మాన కొండూర్ మండలంలోని ఖాదర్‌గూడెం గ్రామం లోని ఓ ఫామ్‌హౌస్‌లో రెండురోజులపాటు ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్, పోస్టుమెన్, ఎంటిఎస్(ఏఐపిఈయు-పి4) తెలంగాణ మూడవ ద్వైవార్షిక సమావేశాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ సర్కిల్ కార్యదర్శి ఎం.మధుసూదన్‌రావు మాట్లాడుతూ కరోనా సాకుతో ఉద్యోగుల 18మాసాల డిఎ పెండింగ్‌లో ఉన్న బకాయిలను ప్రభుత్వం వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. తపాల ఉద్యోగుల సమస్యలు రోజురోజుకు ఆచరణకు సాధ్యంకాని టార్గెట్లను ఇస్తూ అధికారులు ఉద్యోగులపై ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. తపాల శాఖను ప్రైవేట్ కంపెనీలకు నిర్వీర్యం చేసేందుకు





ప్రభుత్వం కుట్ర పన్నిందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి న్యూపెన్షన్ పథకం ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఉద్యోగుల సమస్యల సాధన కోసం చేయవలసిన ఉద్యమాలు, అనుసరించవలసిన విధానాలపై పలు తీర్మానాలు చేసి ఆమోదించారు. తపాల ఉద్యోగుల నూతన సర్కిల్ కార్యవర్గం ఎన్నిక తెలంగాణ తపాల నూతన సర్కిల్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సర్కిల్ ప్రెసిడెంట్‌గా సిహెచ్ కుమార్(హైదరాబాద్), వైస్‌ప్రెసిడెంట్లుగా విజయ రామరాజు(హుజురాబాద్), ఇక్బాల్(నిజామాబాద్), వెంకట్‌రెడ్డి(హైదరాబాద్‌సిటీ), సర్కిల్ సెక్రటరీగా ఎం.మధు సూదన్‌రావు(హైదరాబాద్‌సిటీ), డిప్యూటీ సర్కిల్ సెక్రటరీగా మహమూద్ (సికింద్రాబాద్), అసిస్టెంట్ సర్కిల్ సెక్రటరీలుగా ఎస్వీరావు (ఖమ్మం), ఇ.ఉదయ్ కుమార్ (కరీంనగర్), ఎండి తాజోద్దీన్(మంచిర్యాల), ఎం.వెంకట్‌రెడ్డి (మహబూబ్‌నగర్), ట్రెజరర్‌గా ఎ.రమేష్(సికింద్రాబాద్), అసిస్టెంట్ ట్రెజరర్‌గా ఎండి జియాయేద్దీన్(ఖైరతాబాద్), ఆర్గనైజింగ్ సెక్రట రీలుగా యాదయ్య (నల్గొండ), నర్సింహారెడ్డి (హైదరా బాద్), ఒబేదుల్లా (హైదరాబాద్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.మహంతి, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.సురేష్, ముక్తార్ అహ్మద్, మహేందర్, శ్రావణ్‌కుమార్, జీఆర్.రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కేఎస్.చారి, అనిల్‌కుమార్, మల్లేశం, రాజు, సుధాకర్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా



ప్రతినిధులు అనిల్‌కుమార్, ఉదయ్‌లె మాట్లా డుతూ తొలిసారిగా కరీంనగర్‌లో నిర్వహించిన సర్కిల్ సమావేశాలకు జాతీయ, రాష్ట్ర నాయకులు అన్ని జిల్లాల నుంచి యూనియన్ ప్రతినిధులు హాజరై విజయవంతం చేశారని, వారందరికి పేరుపేరున కరీంనగర్ జిల్లా పక్షాన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నృసింహాలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాం

### సినీ నటుడు నితిన్

ధర్మపురి, ప్రభాతవార్త :





ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు సినీ నటుడు నితిన్ అన్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలోకి రాగానే అర్చకులు, అధికారులు ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఈవో శ్రీనివాస్, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త:



భరణీ నక్షత్రం సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయంలో శ్రీ యమధర్మరాజు స్వామివారికి ఆదివారం అర్చకులు రుద్రాభి షేకం నిర్వహించారు. ఉదయం వేళలో మన్యుసూక్తం, ఆయుష్య సూక్తంతో అభిషేకం, హోమం తదితర కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. భక్తులు యమ ధర్మరాజు ఆలయంతో పాటు లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, అభివృద్ధి కమిటీ సభ్యులు రవీందర్, వెంకటేశ్వర్‌రావు, నరేష్, పద్మ, సురేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ అధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుంటే జరిమాన విధించబడుతుందని పట్టణ సిఐ అనిల్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్ ఆదేశాల మేరకు పట్టణంలోని చౌరస్తాలో శనివారం వాహనల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాటాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని అన్నారు. మద్య సేవించి వాహనాలు నడపరాదు అన్నారు. మైనార్‌లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనం కు సంబందించిన పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ట్రాపిక్ ఎస్ఐ రాజు, ఎస్ఐ చీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి బస ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



హుజురాబాద్ నియోజకవర్గంలో మార్చి 1న ప్రారంభం కానున్న టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు హుజురాబాద్ మండలం ఇందిరానగర్ వద్ద రేవంత్ రెడ్డి బస చేయనున్న స్థలాన్ని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. మార్చి 1న హుజురాబాద్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి చేయనున్న పాదయాత్రకు గతంలోనే సమయం ఖరారు కావడంతో వారి బస కోసం ఏర్పాట్లను జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు కసుబోజుల వెంకన్న, శంకర్ తదితరులు పరిశీలించారు. ఫిబ్రవరి 28 పరకాల నియోజకవర్గం నుండి బయలుదేరి రాత్రి హుజురాబాద్ మండలం ఇందిరానగర్ లో ఏర్పాటు చేస్తున్న స్థలంలో రేవంత్ రెడ్డి బస చేయనున్నారని రాత్రి అక్కడ విశ్రాంతి తీసుకుని మార్చి 1న అల్పాహారం తీసుకున్న ఉదయం సుమారు 9 గంటల సమయంంలో అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో దర్శనం చేసుకుని తమ యాత్రను ప్రారంభిస్తారని స్థానిక నేతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని వెంకట్ సోమవారం నియోజకవర్గానికి వస్తున్నాడని రేవంత్ రెడ్డి యాత్రను విజయవంతం చేయడమే లక్ష్యంగా భారీగా ఏర్పాట్లు చేస్తున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఇల్లందకుంట నుండి బయలుదేరి సీతం పేట, బూజునూర్, రాచపల్లి, పాపక్కపల్లి నుండి మానేరు పరివాహక ప్రాంతమైన ఇసుక క్వారీలను పరిశీలించి అక్కడ నుండి వావిలాల జమ్మికుంట రోడ్డును పరిశీలిస్తూ ఈ కార్యక్రమం కొనసాగుతుందని వారు తెలిపారు.

## ఘనంగా వీరసావర్కర్ వర్ధంతి వేడుకలు

*చందుర్తి, ప్రభాతవార్త :*



ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు వీర సావర్కర్ 57వ వర్ధంతగి వేడుకలను చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఆదివారం స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భరతమాత ముద్దుబిడ్డ సంఘ సంస్కర్త, దేశంకోసం ఆత్మ త్యాగం చేసిన త్యాగశీలి, కోట్లాది మంది ప్రజలకు ఆదర్శప్రాయుడు స్వాతంత్ర్య సమరయోధుడు రాష్ట్రీయ స్వయం సేవక్ స్థాపనలో కృషిచేసిన వీరసావర్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ సభ్యులు పాటి సుధాకర్, పొంచెట్టి తిరుమల్, మోతుకుపల్లి మధు, ఐరెని శివరాజ్, లక్క అనిల్, లోకోజు సతీష్, ముత్యాల నరేష్, లక్క సాయి కుమార్, బండ చంద్రంలు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్స్

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో మార్చి 02 నుండి జిల్లా క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు మెరుగు రాజు తెలిపారు. ఆసక్తి గల టీములు 2000 ఎంట్రి తీసి చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని మొదటి విజేతకు 40 వేలు ప్రైజ్ మనీ సీల్డ్,సీల్డ్ వర్నర్‌కు 20 వేలు ప్రైజ్ మనీ సీల్డ్ అందజేస్తామన్నారు. ఆసక్తి టీములు 1.03.2023 లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. సంప్రదించవలసిన నంబరు మెరుగు రాజు 9550650272

# ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు వాల్ పోస్టర్ విడుదల

### -- ప్రతి ఒక ఉద్యమకారుడు సదస్సులో పాల్గొనాలని ఐలయ్య యాదవ్ పిలుపు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలంలోని పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మార్చి 12న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సు వాల్ పోస్టర్ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రం కోసం 2001 నుండి 2014 పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయ్యే వరకు ఎన్నో ఉద్యమాలు చేశామని, రాష్ట్రం కోసం ఎన్నో లాఠీ దెబ్బలు తిన్నామని, ఎన్నో రోజులు జైలు జీవితాలు గడపమని రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయని అని, ఎన్నడు వెనక్కి పోకుండా ఉద్యమాన్ని ఊపిరిగా చేసి రాష్ట్రం కోసం పోరాటం చేశామని, ఉద్యమ



రథసారధి, సిఎం కేసీఆర్ ఎన్నో సందర్భాల్లో తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని చెప్పారు, కానీ నేడు రాష్ట్రంలో ఉద్యమ ద్రోహులకు ఉన్న విలువ ఉద్యమకారులకు లేదని, ఉద్యమకారులకు కనీసం గౌరవం లేదన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారుల కోసం అమలు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేసీఆర్ ఇప్పటికైనా తమ మనసు మార్చుకుని ఉద్యమకారుల సంక్షేమ ఏర్పాటు చేస్తే తాము రానున్న ఎలక్షన్‌లో కేసీఆర్‌కు మద్ధతు ఇస్తామని తెలిపారు. నేడు ఏ గ్రామానికి వెళ్ళిన ఉద్యమకారులు తమకు కనీస గౌరవం ఇవ్వడం లేదని తమ బాధను తెలియజేస్తున్నారని అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా రాష్ట్రం కోసం కష్టపడే ప్రతి ఉద్యమకారుని గౌరవించాలని వారికి తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. రానున్న మార్చి 12న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వ ర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మ గౌరవ సదస్సుకు మండలం లోని ప్రతి ఉద్యమకారుడు హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బండ నిఖిల్ కుమార్ యాదవ్, తొట్ల సతీష్ యాదవ్, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, పెద్దిరెడ్డి భగవాన్ రెడ్డి, రాజాజీల శివ కుమార్, గట్టు సమ్మయ్య, తుమ్మల బాపు, క్యాతం రమేష్, పెరుమాండ్ల ఐలయ్య గౌడ్, జున్నుతుల రవీందర్ రెడ్డి, ఆవుల కుమార్, మొగిళి, చేరాల్, తొట్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక

### ఎండపల్లి ఉన్నత పాఠశాల 1983-84 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*వెల్గటూర్,ప్రభాతవార్త :*

ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1983-84 ఎస్ఎస్సీ పూర్వ బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా అప్పుడు పాఠాలు బోధించిన గురువులను శాలువాలు, మెమోంటో లతో సత్కరించారు.పాఠశాలతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.అప్పటి బ్యాచ్‌కు చెందిన 63 మంది విద్యార్థులకు గాను ప్రస్తుతం 55 మంది ఉన్నారు.వీరిలో సుమారు 45 మంది విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి ఈ సమ్మేళానికి హాజరై తమ స్నేహ భావాన్ని పంచుకున్నారు.అప్పటి ప్రధానో పాధ్యాయులు విశ్రాంత డిప్యూటీ డిఇవో ఎస్ కొండలరావు మాట్లాడుతూ అప్పట్లో విద్యార్థుల క్రమశిక్షణ,విద్యా బోధనలో ఉపా ధ్యాయుల అంకితభావం,విద్యా విధా నంలో ఆనాటికి నేటికి వచ్చిన మార్పులను గురించి తనదైన శైలిలో వివరించారు.40 ఏళ్ల తర్వాత కలుసుకున్న సంద ర్భంగా మిత్రులందరికీ పలక రింపు లతో పాఠశాల వాతావరణం సందడిగా మారింది. ఒకరి నొకరు గుర్తుపట్టుకోలేక పోయారు. ప్రస్తుతం స్నేహి తులందరూ తమ అను భవాలు, అను భూతులను, మిత్రులందరితో పంచుకున్నారు. కార్యక్ర మంలో ఆనాటి ప్రధానో పాధ్యాయులు



కొండల రావుతో పాటు ఉపాధ్యా యులు డోలి రాజయ్య, లక్ష్మణాచారి, శ్రీధర్‌రావు, వీరేంధర్, బద్రయ్య,వెంకటయ్య,చంద్రయ్య, కార్యక్రమం నిర్వాహకులు దేవి రాజ మల్లయ్య, వైద్య వెంకటేశ్వర్లు, జైనరాజు,బద్రి రవి, తంగళ్లపల్లి చక్రపాణి, బద్దెనపల్లి లచ్చయ్య,తోడేటి మురళి, గుర్రం శంకరయ్య,గడ్డం నందిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీచైతన్య కళాశాల వార్షికోత్సవం

*కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త...*



కరీంనగర్‌లోని స్థానిక అంబేద్కర్ స్టేడియంలో శ్రీచైతన్య జూనియర్ కళాశాలల వార్షికోత్సవ సంబరాలు వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్మెన్ ముద్దసాని రమేష్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ..విద్యార్థులు కృషిని నమ్ముకుంటే ఉన్నత స్థితికి చేరుకుంటారని అన్నారు. విద్యార్థులకు చదువు విషయంలో, కెరియర్ విషయంలో యువత ఎలా ముందుకు సాగాలో సందేశం ఇచ్చారు. అనంతరం ఇంటర్ 2022 సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం ఛైర్మెన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ..వ్యక్తిగతంగా విద్యార్థి నిలబడినపుడు తన కుటుంబం అభివృద్ధి చెందడంతో పాటు దేశాభివృద్ధిలో కూడా పాల్గొనవచ్చని తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు, మెడిసిన్‌లో సీటు సంపాదించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. వేడుకలో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల డీన్ జగన్ మోహన్ రెడ్డి,అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు

### -తల్వార్‌లు స్వాధీనం

### -ఎస్ఐ రమాకాంత్

*కోనరావుపేట,ప్రభాతవార్త*



చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రమాకాంత్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మామిడిపల్లిలో జరిగిన వివాహ్ భరాత్‌లో తల్వార్ చేతిలో పట్టుకోని డ్యాన్స్‌లు చేసిన బడుగు వంశీ,బడుగు దినేష్‌తో పాటు బడుగు మైకేల్ అనే వారిని అరెస్ట్ చేశామని, వారి వద్ద నుంచి తల్వార్ స్వాధీనం చేసుకోని రిమాండ్ చేసి తరలించడం జరిగింద న్నారు. యువత భవిష్యత్తు పై దృష్టి సారించాలనీ, చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దన్నారు. తాత్కాలికమైనా ఆనందాలకు పోయి, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. యువకులపై తల్లిదండ్రులు సైతం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నారు. చట్ట వ్యతిరేకమైనా పనులకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ రమాకాంత్ అన్నారు.

# నృసింహాలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉంది

## హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి

*ధర్మపురి, ప్రభాతవార్త :*

లక్ష్మీనరసింహస్వామి తమ ఇలవేల్పు అని, నృసింహాలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి అన్నారు. ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం ముందు ఆమెకు పోలీసు అధికారులు గౌరవ వందనం చేశారు. అనంతరం దేవాలయంలోకి రాగానే అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఆలయంలోకి ఆహ్వానించారు. దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ఆమె పేరుతో ప్రత్యేక



పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి శేషవస్త్రాన్ని అందించారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఈవో శ్రీనివాస్‌లు స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసా దాన్ని పంపిణీ చేశారు. దర్శనం అనంత రం న్యాయమూర్తి మాట్లాడుతూ తన స్వగ్రామం ధర్మపురి పక్కనే గల తిమ్మాపూర్ గ్రామమని, తన తండ్రి జువ్వాడి సూర్య రావు గతంలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి చైర్మన్‌గా విధులు నిర్వహించారని, నర సింహస్వామి తమ ఇంటి దైవమని పేర్కొన్నారు. తన వృత్తిపరంగా న్యాయ పరమైన సేవలు ఎల్లవేళలా అందించే ందుకు తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందింది

## - పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

తొమ్మిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలను టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం ఎలిగేడు మండలం ర్యాకల్‌దేవ్‌పల్లి, రాములపల్లి గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు విజ్ఞన్న కార్యక్ర మంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ ఎలిగేడు మండలం ఏర్పడి 22 ఏండ్లు గడుస్తున్న అభివృద్ధి జరగలేదన్నారు. విద్యార్థులు పై చదువుల చదవాలన్న జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల ఎందరో విద్యార్థులు చదువులు మానేశారని అన్నారు. ఎలిగేడులో పోలీస్ స్టేషన్ ఎలిగేడ్‌లో 50 పడగల ఆసుపత్రి కోసం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. రైతులకు త్రీఫేస్ కరెంటు అందక పొలాలు ఎండిపో తున్నాయని అయినా పాలకులు పట్టిం కోవడం లేద న్నారు. రాముల పల్లి, ర్యాకేల్‌దేవ్ పల్లి గ్రామాల ప్రజలు భూ సమస్యలపై తొమ్మిదేళ్లుగా ఎమ్మా ర్వే ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న ఏ అధికారి పట్టించుకోవడం లేదని స్థానిక ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లిన పట్టించు కోవడంలేదని విమ ర్శించారు. దళితుల ఓట్ల కోసమే



దళిత బంధు ప్రకటించి గ్రామాల్లో ప్రజల మధ్య గొడవలు పెట్టిస్తు న్నారని గ్రామనాకి ఒక్కరికి ఇస్తే ఎన్ని సంవత్సరాల్లో అందరికీ దళిత బంధు అందుతుందో ప్రజా ప్రతినిధులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు రాక నిరుద్యోగ యువత ఆత్మహత్య చేసుకున్న ప్రభుత్వం ఖాళీలు ప్రకటించి చేతులు ఉలుపు కుంటుందే తప్ప, ఏ నిరుద్యోగులకు ఉద్యో గాలు రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, సుల్తాన్‌పూర్ సర్పంచ్ వెంకటేశ్వరరావు, ప్రకాష్‌రావు, ఉపసర్పంచి కే వెంకటేశ్వరరావు, దుగ్యాల సంతోష్ ావు, పుత్యాల రమేష్, సంజీవరెడ్డి, నర్సేని సుధా కర్‌రెడ్డి, అబ్బాయి గౌడ్, వన్నాల రాములు, కొమ్ము శ్రీనివాస్, దీల్పుల కొమురయ్య, బండి కొము రయ్య, కిషోర్, రాయలింగు, అమ్ముల రమేష్, అమ్ముల శ్రీనివాస్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తపాల ఉద్యోగులంతా సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలి

## ముగిసిన తపాల ఉద్యోగుల యూనియన్ సర్కిల్ సమావేశాలు

## తెలంగాణ సర్కిల్ సెక్రటరీ ఎం.మధుసూదన్‌రావు

*మానకొండూర్, ప్రభాతవార్త :*

తపాల ఉద్యోగులంతా సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలని ఆల్‌ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ పోస్టు మెన్, ఎంటీఎస్ తెలంగాణ సర్కిల్ కార్యదర్శి ఎం.మధు సూదన రావు పిలుపు నిచ్చారు. కరీంనగర్ జిల్లా మాన కొండూర్ మండలంలోని ఖాదర్‌గూడెం గ్రామం లోని ఓఫామ్‌హౌస్‌లో రెండురోజులపాటు ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్, పోస్టుమెన్, ఎంటిఎస్(ఏఐపిఈయు-పి4) తెలంగాణ మూడవ ద్వైవార్షిక సమావేశాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ సర్కిల్ కార్యదర్శి ఎం.మధుసూదన్‌రావు మాట్లాడుతూ కరోనా సాకుతో ఉద్యోగుల 18మాసాల డిఏ పెండింగ్‌లో ఉన్న బకాయిలను ప్రభుత్వం వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. తపాల ఉద్యోగుల సమస్యలు రోజురోజుకు ఆచరణకు సాధ్యంకాని టార్గెట్లను ఇస్తూ అధికారులు ఉద్యోగులపై ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. తపాల శాఖను ప్రైవేట్ కంపెనీలకు నిర్వీర్యం చేసేందుకు




ప్రభుత్వం కుట్ర పన్నిందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి న్యూపెన్షన్ పథకం ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఉద్యోగుల సమస్యల సాధన కోసం చేయవలసిన ఉద్యామాలు, అనుసరించవలసిన విధానాలపై పలు తీర్మానాలు చేసి ఆమోదించారు. తపాల ఉద్యోగుల నూతన సర్కిల్ కార్యవర్గం ఎన్నిక తెలంగాణ తపాల నూతన సర్కిల్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సర్కిల్ ప్రెసిడింట్‌గా సిహెచ్ కుమార్(హైదరాబాద్), వైస్‌ప్రెసిడెంట్లుగా విజయ రామరాజు(హుజురాబాద్), ఇక్బాల్(నిజామాబాద్), వెంకట్‌రెడ్డి(హైదరాబాద్‌సిటీ), సర్కిల్ సెక్రటరీగా ఎం.మధు సూదన్‌రావు(హైదరాబాద్‌సిటీ), డిప్యూటి సర్కిల్ సెక్రటరీగా మహమూద్ (సికింద్రాబాద్), అసిస్టెంట్ సర్కిల్ సెక్రటరీలుగా ఎస్వీరావు (ఖమ్మం), ఇ.ఉదయ్ కుమార్ (కరీంనగర్), ఎండి తాజోద్దీన్(మంచిర్యాల), ఎం.వెంకట్‌రెడ్డి (మహబూబ్‌నగర్), ట్రెజరర్‌గా ఎ.రమేష్(సికింద్రాబాద్), అసిస్టెంట్ ట్రెజరర్‌గా ఎండి జియాయేద్దీన్(ఖైరతాబాద్), ఆర్గనైజింగ్ సెక్రట రీలుగా యాదయ్య (నల్గొండ), నర్సింహారెడ్డి (హైదరా బాద్), ఒబేదుల్లా (హైదరాబాద్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.మహంతి, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.సురేష్, ముక్తార్ అహ్మద్, మహేందర్, శ్రావణ్‌కుమార్, జీఆర్.రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కేఎస్.చారి, అనిల్‌కుమార్, మల్లేశం, రాజు, సుధాకర్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా



ప్రతినిధులు అనిల్‌కుమార్, ఉదయ్‌లె మాట్లా డుతూ తొలిసారిగా కరీంనగర్‌లో నిర్వహించిన సర్కిల్ సమావేశాలకు జాతీయ, రాష్ట్ర నాయకులు అన్ని జిల్లాల నుంచి యూనియన్ ప్రతినిధులు హాజరై విజయవంతం చేశారని, వారందరికి పేరుపేరున కరీంనగర్ జిల్లా పక్షాన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నృసింహాలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాం

## సినీ నటుడు నితిన్

*ధర్మపురి, ప్రభాతవార్త :*




ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు సినీ నటుడు నితిన్ అన్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలోకి రాగానే అర్చకులు, అధికారులు ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఈవో శ్రీనివాస్, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం

*ధర్మపురి, ప్రభాతవార్త:*



భరణీ నక్షత్రం సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయంలో శ్రీ యమధర్మరాజు స్వామివారికి ఆదివారం అర్చకులు రుద్రాబి.షేకం నిర్వహించారు. ఉదయం వేళలో మన్యసూక్తం, ఆయుష్య సూక్తంతో అభిషేకం, హోమం తదితర కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. భక్తులు యమ ధర్మరాజు ఆలయంతో పాటు లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, అభివృద్ధి కమిటీ సభ్యులు రవీందర్, వెంకటేశ్వర్‌రావు, నరేష్, పద్మ, సురేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ అధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుంటే జరిమాన విధించబడుతుందని పట్టణ సిఐ అనిల్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్ అదేశాల మేరకు పట్టణంలోని చౌరస్తాలో శనివారం వాహనల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాటాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని అన్నారు. మద్య సేవించి వాహనాలు నడపడరాదు అన్నారు. మైనార్‌లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనం కు సంబందించిన పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్ఐ రాజు, ఎస్ఐ చీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

భూదాన్‌పోచంపల్లి ప్రభాతవార్త:

మండలంలోని కనుముక్కల గ్రామంలో శ్రీ గోదా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో 20వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం వెంకటేశ్వర గోదా పద్మావతి కళ్యాణాన్ని కనుల పండుగల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పూలతో పందిరి వేసి వేద బ్రహ్మణుల మంత్రోచ్చారణల మధ్య ముత్యాల తలంబ్రాలతో కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన కళ్యాణోత్సవానికి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి హాజరు కాగా ఈ సందర్భంగా బ్రహ్మణులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక



భావాలతోనే మానసకి ప్రశాంతత కలుగుతుందని ఆయన అన్నారు. గత 20 ఏళ్లుగా ఇంత పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తున్న కోట పుష్పలత మల్లారెడ్డి దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి, శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పిఎసిఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి, మున్సిపాల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస చైర్మన్ బాత్క లింగస్వామి, పిఎసిఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి, సర్పంచ్ కోట అంజిరెడ్డి, ఎంపీటీసీల పురం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, ఉప సర్పంచ పాక నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, భువనగిరి నియోజకవర్గ ఆత్మ చైర్మన్ కందాల సుధాకర్‌రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ జే.ముత్యాల మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫాం మొక్కలను నాటే కార్యక్రమం ప్రారంభం

### -ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాష్ట్రఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని దర్మపురం రైతు కట్కూరి గిరిధర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో 12 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలను నాటే కార్యక్రమానికి రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మొదటి మొక్కను నాటారు. అనంతరం రైతులకు అవగాహన సదస్సును నిర్వహించి ఆయిల్ పామ్ సాగులో మెళుకువలు, సాగు వలన కలిగే లాభాలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, కౌన్సిలర్న్స బొడ్డుపలిలన కళ్యాణ్ చక్రవర్తి, కూరెళ్ళ కుమార్, చేతరాసి వీరస్వామి, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, ఫీల్డ ఆఫీసర్ మమత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేనిది విగ్రహాలను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు


భూదాన్‌పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోనీ స్టేషన్‌లో ఆదివారం అనుమతి లేకుండా డబుల్ రోడ్డు డివైడర్లపై విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న నేతన్న, ఏకలవ్య, పుచ్చలపల్లి సుందరయ్య, సర్దార పాపన్న, తెలంగాణ తల్లి, ధర్మ బిక్షం విగ్రహాల కమిటీలకు సంబంధించిన 60 మంది నాయకులను ఎస్ఐ సైదిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషనులకు పిలిపించి కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఏసిపి ఉదయ్ రెడ్డి, రూరల్ సిఐ మహేష్‌కుమార్ హాజరై విగ్రహ కమిటీల నాయకులతో మాట్లాడుతూ.. అనుమతి లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేస్తే చట రీత్యా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. అనంతరం అనుమతి లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేయకుండా 60 మంది ఉత్సవ కమిటీ నాయకులను బైండోవర్ చేశారు.

## ఎమ్మెల్యే పైళ్ళను సన్మానించిన రెడ్లరేపాక నాయకులు

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో ప్రాథమిక ఉపకేంద్ర నూతన భవన నిర్మాణం కోసం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సహకారంతో ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు రూ.20లక్షలు మంజూరు చేయగా ఆదివారం గ్రామ నాయకుడు హైద్రాబాద్ క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపి గూంగాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఇందూరి విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్‌రెడ్డి, రేపాక సందీప్‌రెడ్డి, మాద శంకర్‌గౌడ్, దేశబోయిన సూర్యనారాయణ, జువ్వగాని సుమన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ మోసాలను ప్రజలకు వివరించాలి : కంకణాల శ్రీధర్‌రెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



దేశంలో ప్రదాని మోడీ నేతృత్వంలోని బిజెపి పార్టీ తెలంగాణ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుంటే బిఆర్ఎస్ సర్కార్ పథకాల నిధులను సొంత నిధులుగా మార్చుకుని ప్రజలను మోసం చేస్తుందని బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక 10వ వార్డులో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు ఆద్వర్యంలో శనివారం రాత్రి బూతు శక్తి కేంద్రం ప్రజాగోస బిజెపి బరోసా కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు. కేసిఆర్ మోసాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపేతం చేయడంతో పాటు రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాద్యక్షులు రామనగోని శంకర్, పట్టణ అధ్యక్షులు ఊడుగు వెంకటేశంగౌడ్, జిల్లా పార్టీ నాయకులు దాసోజు భిక్షమాచారి, గోశిక పురుషోత్తం, వనం ధనుంజయ్య, గోశిక బావనారుషి, ధనుంజయ్య తదితరులున్నారు.

## క్రికెట్ విజేతలకు ఘన సన్మానం

బీబీనగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

బీబీనగర్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌లో ఘన విజయం సాధించిన కొండమడుగు క్రికెట్ టీమ్ క్రీడాకారులను ఆదివారం ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి క్రీడాకారులకు రూ.10 వేల నగదును అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడా రంగంలో తమ ప్రతిభను మరింత చాటుకోవాలన్నారు. క్రీడాకారుల అభ్యున్నతి కోసం తనవంతు సహాయ, సహకారలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వాకిటి సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్‌గౌడ్, కాడిగల్ల బాబు, సంకరి రామకృష్ణారెడ్డి తదితరులున్నారు.



## మండల క్రికెట్ టోర్నమెంట్స్ విజేత టీంకు ఘన సన్మానము

బీబీనగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని క్రికెట్ టీం ఇటీవల నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటి విజేతగా నిలువడం పట్ల ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో విజేత అయిన టీం సభ్యులకు రూ. 21 వేల నగదు బహుమతిని బిఆర్ఎస్ నాయకులు వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, మార్టెక్ డైరెక్టర్ చీర ఐలయ్య, మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్‌గౌడ్, రాయరావుపేట గ్రామ సర్పంచు బొర్ర సంతోష రమేష్, వార్డు సభ్యులు వాకిటి సత్యనారాయణరెడ్డి, కడెం ఉమాదేవి పాండురగం, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, గాండ్ల బాలరాజు, మంద భాస్కర్, బాబురావు, రామిడి మాధవరెడ్డి, గాండ్ల రవి, వాకిటి అనిల్‌రెడ్డి, మచ్చ కిరణ్, తిప్పల వంశీకృష్ణ, భానుచందర్, అరిగె శ్రీధర్, మునగాల కృష్ణ, శివగల నరేష్, ఎండి.అప్రోజ్, గుండ్ల మహేష్, మోట మహేష్, పెంటబోయిన సాయికుమార్, మంద దిలీప్, కురుమిండ్ల సూరి, కడెం అనిల్‌కుమార్ తదితరులున్నారు.

## ఆయుష్మాన్ బారత్ ఆరోగ్య పధకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిఎస్‌సి సెంటర్ నిర్వాహకులు ఎండి.మక్సూద్ షరీఫ్ ఒక ప్రకటనలో కోరారు. దారుద్య రేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా ఏటా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 లక్షలతో ఉచిత వైద్యం అందుతుందన్నారు. రేషన్ కార్డు ద్వారా దరఖాసుత చేసుకోఆవలని ఆయన సూచించారు. పూర్తి వివరాల కోసం ఇండియన్ బ్యాంకు పక్కన గల సిఎస్‌సి కామన్ సెంటర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

## వేములకొండ గ్రామానికి చెందిన 50 మంది బిఆర్ఎస్‌లో చేరిక

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన సుమారు 50 మంది వివిధ పార్టీలకు చెందిన వారు ఆదివారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారిని పార్టీలోకి సాదరంగా గులాబి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంట్‌రెడ్డి, అంబటి వెంకటేశం, యాదగిరి, రఘు, భాగ్యమ్మ, యాదమ్మ, కొడిగళ్ళ రామనర్సింహా, పెద్ద లింగయ్య, పూస రాజు, గాజుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి

### - ఘనంగా గ్రీన్ వుడ్ పాఠశాలల వార్షిక దినోత్సవం

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్ వుడ్ పాఠశాలనందు 5వ వార్షికోత్సవ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టెక్నోరియల్ ఆఫీసర్ జనార్ధన్, ఎంఈవో సైదానాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, డాక్టర్ శివప్రసాద్, బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ థామస్‌రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల యాజమాన్య ం విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రీన్ వుడ్ విద్యాసంస్థల చైర్మన్ సరిత మరెడ్డి ముఖ్య అతిథిగాచేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుకు సాగాలని, విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను, తల్లిదం డ్రులను గౌరవించాలని, ప్రతి ఒక్క విద్యార్థి చదువుతో కూడిన క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలోపాఠశాల కరస్పాండెంట్ ఏవి.కృష్ణారావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - బిజెపి జిల్లా కార్యవర్గసభ్యులు పల్లపు బుద్ధుడు

*చిట్యాలరూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద వర్గాలకు నాణ్యమైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో కేంద్రంలోని నరేంద్ర మోడీప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ యోజన (ప్రధానమంత్రి జన్‌ఆరోగ్యయోజన) పథకాన్ని అర్హులైన అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా కార్యవర్గసభ్యులు పల్లపు బుద్ధుడు అన్నారు. చిట్యా ల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఆయుష్మాన్ భారత్ యోజన పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ భారత్ కార్డు కలిగిన లబ్ధిదారుడు అత్యవసర పరిస్థితుల్లో రూ.5లక్షల వరకు 13వేలకు పైగా వ్యాధులకు ఏ ఆస్పత్రులలో అయినా ఉచితంగా చికిత్స చేయించుకోవచ్చని తెలిపారు. కార్డులేని వారు వెంటనే కార్డును పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు ఉయ్యాల లింగస్వామి, పాకాల దినేష్, బూత్‌కమిటీ అధ్యక్షులు ఈదుల పవన్, సుంకరి మల్లేష్, గంగాపురం వెంకన్న, మల్లేష్, జగన్, రాంబాబు, లింగస్వామి, నరి ్సంహ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు ప్రజాగోష బిజెపి భరోసా కార్యక్రమం

*నకిరేకల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు నకిరేకల్ పట్టణంలోని బొడ్రాయి బజారు వార్డు కోట గురుజు వార్డ్‌లో శక్తి కేంద్ర ఇంచార్జి చెవుగోని నాగయ్య గౌడ్ అధ్యక్షతన ప్రజాగోష బిజెపి భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ కేసిఆర్ ప్రజావ్యతిరేక కుటుంబ పాలన పట్ల ప్రజలందరూ వ్యతిరేకంగా ఉన్నారని రాబోయే రోజుల్లో కేసిఆర్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి వినియోగించుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానని చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 218వ బిజెపి బూతు అధ్యక్షుడు నడికుడి సైదులు, 219వ బూత్ అధ్యక్షులు నడికుడి ప్రశాంత్, 220వ బూతు అధ్యక్షుడు నడికుడి నవీన్ మరియు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యక్రమాల నిర్వహణ సెల్ కన్వీనర్ చీనేని జానీ జిల్లా నాయకులు గర్రె మురళీమోహన్, పాలడుగు నాగేష్, మండల ఉపాధ్యక్షులు జనగాని రాములు, ఎస్సీ మోర్చా టౌన్ ప్రధాన కార్యదర్శి నల్లగొండ లింగయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్సు జాతాలను జయప్రదం చేయాలి

*చిట్యాల టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*



బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా చేపడుతున్న మూడు బస్సు జాతాలతో ప్రజలను చైతన్య పరుస్తామని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల పట్టణంలో మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 15 నుండి 30 వరకు రాష్ట్రంలో బస్సు జాతాలు మూడు ప్రాంతాల నుండి ప్రారంభించి 30న హైదరాబాద్‌లో ముగింపు సభ నిర్వహిస్తామని తెలిపారు. మార్చి 17న తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో హనుమకొండ నుండి నిర్వహించే బస్సు జాతాను సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభోత్సవం చేస్తారని, మార్చి 23న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య ఆధ్వర్యంలో అదిలాబాద్ నుంచి ప్రారంభమయ్యే బస్సు జాతాను పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రారంభిస్తారని, మార్చి 24న రాష్ట్ర నాయకులు జాన్ వెస్లీ ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ నుంచి ప్రారంభమయ్యే బస్సు యాత్రను పొలిట్ బ్యూరో సభ్యులు విజయ్ రాఘవన్ ప్రారంభిస్తారని తెలిపారు. మార్చి 30న జరిగే ముగింపు సభకు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్‌కారత్ హాజరవుతారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి రెండవసారి అధికారంలోకి వచ్చినప్పటికి ఆర్ఎస్ఎస్ ఎజెండాలను అవలంబిస్తూ దేశ ప్రజలకు తీవ్ర నష్టం జరిగే విధానాలను అవలంభిస్తున్నారని అన్నారు. రాజ్యాంగం యొక్క మౌలిక సూత్రాలైన లౌకిక విధానం, లౌకిక సామరస్యం,మతాల మీద దాడులు, మైనార్టీల మీద దాడులు జరుగుతున్నాయని అన్నారు. దేశంలోనే కీలకమైన ఆర్థిక సంస్థలు అయినటువంటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసి, విద్యుత్ రవాణా, ఆహార, మైనింగ్ ఓడరేవులు, ప్రచారరంగం వంటి రంగాలన్నీ ఆదాని చేతులో ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి, శంకరయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్, శీలరాజయ్య, డివైఎఫ్ఐ చిట్యాల మండల అధ్యక్షులు పంది నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి ద్వారా పేదలకు ఎంతో మేలు

*చిట్యాలరూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



సిఎం సహాయనిధి ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అనా న్నరు. చిటా ్యల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన గంగాపురం ఆండాలు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొంది సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ఆయన ప్రత్యేక చొరవతో రూ.2 లక్షలు మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును ఆదివారం ఆయన లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ కార్య క్రమంలో గుత్తా యువసేన జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి సభ్యుడు పొలగోని స్వామి, మర్రి రమేష్, గంగాపురం వెంకన్న, గుత్తా వెంకటరామరెడ్డి, తేరటుపల్లి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



*నకిరేకల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయం మరియు రోడ్డు విస్తరణ పనులను శనివారం సాయంత్రం అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని వ్యాపారస్తులకు పలు సూచనలు చేశారు.


## ఆ జీఓ పట్ల స్పష్టతనివ్వాలి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

ఇండ్ల స్థలాల క్రమబద్దీకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీఓ 59 పేదలకు ఊరటనిచ్చే విషయమైనా దీని పట్ల మరింత స్పష్టత ఇవ్వవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అక్కెనపల్లి ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ మాజీ ఎంపిటిసి కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ : ఎమ్మెల్యే

*శాలిగౌరారం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



కార్యకర్తలకు,వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. ఆదివారం తిరుమలగిరి పట్టణంలోని ఓ ఒ ం నివాసంలో శాలిగౌరారం మండలం తక్కెళ్లపహడ్ గ్రామానికి చెందిన గోదాల ప్రభాకర్ రెడ్డి, శాలిగౌరారానికి చెందిన చిలుకూరి సైదమ్మలు ప్రమాదవశాతు మరణించగా బిఆర్ఎస్ పార్టీసభ్యత్వ ఉండడంతో ప్రమాదబీమా రూ.2 లక్షల చెక్కులను కుటుంబసభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకతలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు సదుపాయం కలిపిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఐతగోని వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుపదుల వయస్సులో ఆహ్లాదరకరంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

*గరిడేపల్లి,పిబ్రవరి 26 ప్రభాతవార్త*

ఆరుపదులు దాటిన వయసు స్లో...ఆనందోత్సవాల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరికి ఆదర్శంగా నిలిచేవిధంగా చిన్ననాటి స్నేహితులను కలుసుకుని సరదాగా గడిపేందుకు వయస్సు అడ్డుకాదని గుర్తుచేస్తు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో 1973-74 సంవత్సరం పదవతరగతి బ్యాచ్ కు చెందిన వారు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ప్రతి ఒక్కరికి దాదాపు 65 సంవత్సరాలు వయస్సు కలిగివున్న సమయంలో ఒకరికి చిన్న ప్పటి స్నేహితులందరిని ఒక దగ్గరికి చేర్చి గత స్మృతులను నెమరవేసుకోవాలనే ఆలోచన వచ్చింది.. ఆలోచనను వెంటనే ఆచరణ రూపంలో పెట్టి ఎట్టకేలకు ఎక్కడ ఎక్కడో స్థిరపడిన స్నేహితులందరు ఒక దగ్గరకు చేరుకున్నారు. ఈస్నేహితులంతా ముసలివాళ్లయినప్పటికి పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం పేరుతో సమావేశం అయ్యారు. వచ్చిన వారంతా అందుబాటులో ఉన్న కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనటం విశేషం. పాఠశాలకు చేరుకున్న ఈ ఆరుపదుల వయస్సుగల విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య ఉల్లాసంగా...ఉత్సాహంగా గడిపారు. తోటి స్నేహితులతో చిన్ననాటి విషయాలను ముచ్చటించుకున్నారు. చిన్ననాటి స్నేహితులను కలవటంతో అందరి కళ్లల్లో ఆనందం ఉట్టిపడింది. పాఠశాలలో ఆడుకున్న స్థలాలను కలియతిరిగారు.



క్లాస్‌రూంలో అల్లరిని అందరితో పంచుకున్నారు. ప్రస్తుతం ఉన్న కుటుంబ వివరాలను,కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. ఈసమావేశానికి అప్పుడు విద్యను బోధించిన ఉపాధ్యాయులైన పి.రంగారావు, అలుగుబెల్లి కృష్ణారెడ్డిలను సత్కరించి గురువందనం చేశారు. బొలిశెట్టి సత్యం, బి.నాగయ్య, ఎస్‌కె ఖాదర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశం ఆద్యంతం ఆనందభరితంగా సాగింది.

# ఎస్సీ వైకుంఠదామం నిర్మాణ పనులకు శంకుస్థాపన

## రూ.17 లక్షలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథం

*నకిరేకల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*

నకిరేకల్ మున్సిపాలిటి రూ. 50లక్షల వ్యయంతో చేపట్టనున్న ఎస్సి వైకుంఠదామం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అనంతరం రూ. 17లక్షలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజలందరికి మౌలిక వసతులు కల్పించాలన్నదే కేసిఆర్ ప్రభుత్వం ఉద్దేశ్యం. పేద ప్రజలకు అన్ని రకాల వసతులను కల్పించాలన్నదే మాలక్ష్యం. కొంత మంది స్వలాభం కోసం అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడేది లేదు ప్రతి విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం, ఆలోచన మాకు లేదు. తప్పుడు ప్రచారాలతో,





లేనిపోని నిందలతో రాజకీయ పబ్బం గడిపితే ప్రజలు ఎప్పటికి సహించబోరు సమస్యలు సృష్టించి, అలజడులను ప్రత్సహించే వ్యక్తిత్వం నాదికాదని నమ్మి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయ్యను, వారు తలదించుకునే పని ఎప్పటికి చెయ్యను.రూ. 1.50 కోట్లతో నకిరేకల్ మండల కేంద్రంలో బ్రహ్మాండంగా అంబేడ్కర్ భవనం నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జడ్పిటిసి మాద ధనలక్ష్మినాగేష్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ బాలాజీ కౌన్సిలర్లు గడ్డం స్వామి, సునీల్ గౌడ్, చెవుగోని సైదులు గౌడ్, ఉపసర్పంచ్ రాజు మట్టపల్లి రాచకొండ వెంకన్న గౌడ్ సదానందం, ఒంటపాక సుందర్ మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాలరూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన మంకాల మైసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆగ్రామంలోని మృతుని స్వగృహంలో కుటుంబసభ్యులు ఆదివారం దశదిన కర్మ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహగౌడ్ ఆ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని మైసయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఉపసర్పంచ్ మంకాల మచ్చేందర్, గ్రామశాఖ అధ్యక్షులు కాటం సత్తయ్య, దేవాలయమాజీ చైర్మన్ గోలి గణేష్, వార్డు సభ్యులు ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, కరూరి అంజిరెడ్డి, ఏనుగు సుధాకర్‌రెడ్డి, అంశల సత్యనారాయణ, దేశబోయిన మల్లేష్, గోలి మహేష్, మారగోని యాదయ్య, కూరాకుల సురేష్, మేడి రాములు, మంకాల శ్రీను, వీరమళ్ల మల్లేష్, చిర్రగోని శ్రీశైలం, మంకాల లింగస్వామి, మేడిరాజు, మేడిసాయి, మంకాల లింగయ్య తదితరులున్నారు.

# వానరానికి దహనసంస్కారం


*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



గుర్తు తెలియని వాహనం ఢ కొట్టడంతో మృతి చెందిన వానరానికి స్థానిక యువకులు, బిజెపి యువజన నాయకులు దహన సంస్కారాలు నిర్వహించారు.వివారాలలోకి వెళ్ళగా నార్కట్‌పల్లి నుండి నల్లగొండకు వెళ్ళే మార్గంలో గల వారిజాల వేణుగోపాలస్వామి దేవాలచ ఆరి చ సమీసంలో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఒక వానరం మృతి చెందింది.ఈ దుర్ఘటటను చూసిన జినుకల భగవంతు అనే యువకుడు వెంటనే బిజేవైఎమ్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ నడింపల్లి శ్రవణ్‌కు సమాచారం అందివ్వగా ఆయన వెంటనే స్పందించి మండల ప్రధాన కార్యదర్శి మునుకుంట్ల గణేష్ మరియు ఇతర యువజన నాయకులతో కలిసి మృతి చెందిన వానరానికి దహన సంస్కారం నిర్వహించారు.

# కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



వేల ఎకరాలకు నీరందించే బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పట్ల నిరసన తెలుపుతూ మరోమారు రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడికి సద్ధమవుతామని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట స్వామి అన్నారు.ఆదివారం మడంలంలోని షాపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద గ్రామ రైతులతో సమావేశమై ఆయన మాట్లాడారు.ఇటీవలి ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తీవ్ర పక్షపాతానికి గురైన ఉదయ సముద్రం ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తి చేయాలంటే రైతాంగం పెద్ద ఎత్తున ఐక్యమై పోరాడితేనే సాధ్యమని, 2022 జులైలో చేసిన విధంగా త్వరలో భారీ ఎత్తున నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు.మూసీ పరివాహక ప్రాంతంలో కలుషిత ప్రమాదకర మూసీ నటి స్థానంలో కృష్ణా జలాలు ప్రవహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు.అధికారులకు ఈ దిశలో చర్యలు చేపట్టాలని కోరారు. షేక్ షరీఫ్, జిల్లా నరేశ్, మాగి మహేశ్, మాంద్ర మహేశ్, మంటిపల్లి స్వామి యాదవ్, కన్నెబోయిన రామలింగయ్య యాదవ్,మన్నారి వెంకన్న, నిమ్మనగోటి అంజయ్య, ప్రజాపతి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

*చిట్యాల టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*



ఉరుమడ్ల గ్రామానికి చెందిన గంగాపురం ఆండాలుకు మంజూరు అయిన రూ. 2లక్షల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అండాలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తా యువసేన జిల్లా అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు, గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యుడు, ఉరుమడ్ల మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి రమేష్, గంగాపురం వెంకన్న, గుత్తా వెంకటరామిరెడ్డి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు అన్నారు.ఆదివారం మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు.గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని వారు అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ శంకర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మరియు ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

రైతులకు సాగునీరు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చింతకుంట విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఎదులపూర్ గ్రామంలో ఆదివారం సాగునీరు అందక ఎండిపోతున్న పంట పొలాలను మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ లు రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక గుంట ఎండపోకుండ సాగునీరు అందిస్తామని చెప్పి రైతులు వేసుకున్న పొలాలకు సమయానికి నీరందక పొలాలన్నీ ఎండిపోతున్నాయని వారు అన్నారు. సాగునీరు అందక ఎదులపూర్ గ్రామం



లో 60 ఎకరాలు పూర్తిగా ఎండిపోయాయని ఇంకా 100 ఎకరాల పొలాలు మీరు లేక ఎండిపోతున్నాయి అన్నారు. సాగునీరు అందక పొట్ట దశలో ఉన్న వరి పొలాలు పూర్తిగా నెరలు పారాయని రైతులు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి స్పందించి ఎదులపూర్ గ్రామానికి నీరు అందించేలా చూడాలని లేనియెడల రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు గజనవేన సదయ్య, ఆసున మోహన్‌రెడ్డి, నూనె హరీష్, దార సదా నందం, అరికెటి సదానందం, జక్కుల కొమ రయ్య, దొంతరవేన రవీందర్, నెదురు అఖిల్, వంశీ, అజయ్, సురేష్, రాజయ్య, నరేష్, కుమార్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నగదు అందజేసి మానవత్వాన్ని చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి ప్రవీణ్, శనవేణ రవి, కత్తుల రాజేందర్, కటుకూరి రంజిత్‌రెడ్డి, డి. శ్రీనివాస్, ముష్కి అశోక్ తదితరులు ఉన్నారు.

## ఒంటరితనం భరించలేక వృద్ధుడు ఆత్మహత్య

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ముస్కు నందిరెడ్డి (90)



వృద్ధుడు ఆదివారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై దత్తాద్రి కథనం ప్రకారం నందిరెడ్డి భార్య భూదవ్వ ఆరోగ్యం బాగులేక ఎనిమిది నెలలుగా కూతురు వద్ద ఉంటూ వరంగల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. కొడుకు కూడా గతంలో చనిపోవడం, భార్యకు ఆరోగ్యం బాగులేక పోవడం తాను ఇక్కడ ఒంటరిగా కోడలు వద్ద ఉండడం వల్ల మనస్థాపం చెంది పురుగుల మందు త్రాగాడని, జగిత్యాల ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ ఉండగా మృతి చెందాడని, కోడలు సరోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దత్తాద్రి పేర్కొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ అధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుంటే జరిమాన విధించబడుతుందని పట్టణ సిఐ అనిల్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్ ఆదేశాల మేరకు పట్టణంలోని చౌరస్తాలో శనివారం వాహనల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని అన్నారు. మద్య సేవించి వాహనాలు నడపడరాదు అన్నారు. మైనార్‌లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనం కు సంబందించిన పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్ఐ రాజు, ఎస్ఐ చీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లొంకకేసారం సర్పంచ్ ఎండీ మంజూరు సతీమణి మృతి

**రామగిరి,ఫిబ్రవరి26,ప్రభాతవార్త**



మండలంలోని లొక్కకేసారం సర్పంచ్ ఎండీ మంజూరు సతీమణి సలేహాబేగం ఆదివారం గుండెపోటుతో మరణించింది. ఈక్రమంలో మృతు దేహంను చూడటానికి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల వివిధ నాయకులు, ప్రజలు పెద్దఎత్తున స్వంత గ్రామంకు కల్వచర్లకు తరలివచ్చి మృతిదేహంకు నివాళ్ళర్పించారు. అదే విధంగా విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్తు పుట్ట మధూకర్ సర్పంచ్ ఎండీ మంజూరు సతీమణి సలేహాబేగం పార్థివ దేహంకు పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ మంజూరుకు, కుటుంబ సభ్యులకు సానూభూతి వ్యక్తం చేశారు.

## చికిత్స పొందుతూ యువతి మృతి

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘువపట్నం గ్రామానికి చెందిన గుగ్గిళ్ల అనూష (24) యువతి ఈనెల 6న యాసిడ్ తాగగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. ఎస్ఐ దత్తాద్రి తెలిపిన వివరాల ప్రకారం అనూష కొన్ని రోజులుగా కడుపు నొప్పితో



బాధపడుతోంది. పలు ఆసుపత్రిలో చూపించుకున్న తగ్గకపోవడంతో మనస్థాపం చెంది బాత్రూం కడిగే యాసిడ్ తాగింది. దాంతో కుటుంబ సభ్యులు జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## సిఎం సహాయనిధి ద్వారా పేదలకు ఎంతో మేలు

**చిట్యాలరూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



సిఎం సహాయనిధి ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అనా న్నారు. చిటా ్యల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన గంగాపురం అండాలు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్సపొంది సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ఆయన ప్రత్యేక చొరవతో రూ.2 లక్షలు మంజూరు చేయించారు. మంజూరై చెక్కును ఆదివారం ఆయన లబ్దిదారురాలికి అందజేశారు. ఈ కార ్యక్రమంలో గుత్తా యువసేన జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి సభ్యుడు పొలగోని స్వామి, మర్రి రమేష్, గంగాపురం వెంకన్న, గుత్తా వెంకటరాంరెడ్డి, తేరటుపల్లి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ : ఎమ్మెల్యే

**శాలిగౌరారం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. ఆదివారం తిరుమలగిరి పట్టణంలోని ఓ ఓ ం నివాసంలో శాలిగౌరారం మండలం తక్కెళ్లపహాడ్ గ్రామానికి చెందిన గోదాల ప్రభాకర్ రెడ్డి, శాలిగౌరారానికి చెందిన చిలుకూరి సైదమ్మలు ప్రమాదవశాతు మరణించగా బిఆర్ఎస్ పార్టీసభ్యత్వ ఉండడంతో ప్రమాదబీమా రూ.2 లక్షల చెక్కులను కుటుంబసభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకతలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు సదుపాయం కలిపిస్తున్నట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఐతగోని వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో కోతి మృతి

**కోనరావుపేట,ప్రభాతవార్త**



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ఆదివారం విద్యుత్ షాక్‌తో కోతి మృతి చెందింది. కోతి ఇండ్ల మీద నుంచి మరో ఇంటికి తాడే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం తీగల మీద పడడంతో అక్కక్కడికే మృతి చెందింది. ఈ ఘటనను చూసిన స్థానికులు అయ్యో పాపం కోతి మృతి చెందిందని సానుభూతి ప్రకటించారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయం మరియు రోడ్డు విస్తరణ పనులను శనివారం సాయంత్రం అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని వ్యాపారస్తులకు పలు సూచనలు చేశారు.

## రోడ్లన్నీ అస్తావ్యస్తం : వీరెళ్ళి

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని వార్డుల్లో ఉన్న రోడ్లన్ని అస్తవ్యస్తంగా మారాయని భాజాపారాష్ట్ర నాయకులు వీరెళ్ళి చంద్రశేఖర్ అన్నారు. మర్రిగూడ బైపాస్ నుంచి పిట్టంపల్లి వెళ్ళే రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు. భాజాపా పట్టణ ఉపాధ్యక్షుడు బద్దం నగేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు. ప్రధాన రోడ్డు ఒక్కటి నిర్మాణం నామమాత్రంగా చేస్తూ అక్కడ అక్కడ కోతి బొమ్మలు పెట్టి అభివృద్ధి చేస్తున్నామని స్థానిక నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కమీషన్ల కోసం చేసే పనులు కాకుండా ప్రజలకు అవసరం వచ్చే విధంగా అభివృద్ధి పనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బద్దం నగేష్ మాట్లాడుతూ 16 వార్డులో ఉన్న తాళ్ళబాయిగూడెం రోడ్డులో మట్టి టిప్పర్ల కారణంగా 100కు పైగా అడుగులోతు గుంటలు ఏర్పడ్డాయని తెలిపారు. రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆయా కాలనీల నాయకులు సుంకరబోయిన శ్రీనివాస్ యాదవ్, గురుజ నగేష్ గౌడ్, కటికం శ్రీధర్, ఏర్పుల వెంకన్న, రాపోలు భాస్కర్, గడిపాకరవి, బుచ్చయ్య, సత్యనారాయణ, యాదగిరి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, సైదిరెడ్డి, బుర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఉమానాగలింగేశ్వర,ఆంజనేయస్వామి ఆలయ అర్చి పనులు శంకుస్థాపన

*కట్టంగూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని శ్రీఉమానాగలింగేశ్వర,ఆంజనేయస్వామి ఆలయ ఆర్చీ పనులకు ఆదివారం జడ్పీటిసి తరాల బలరామ్ శంకుస్థాపన చేశారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగిన కల్యాణోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆలయ ఆర్చీ నిర్మాణాన్ని చేపడుతానని హామీ ఇచ్చి వారం రోజులలోపే రూ.4లక్షలను మంజూరు చేశారు. దీంతో జడ్పీటిసి తరాల బలరామ్ వేదమంత్రోచ్ఛవాలనడుమ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇచ్చిన మాట ప్రకారం ఆలయాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలయాలు పురోగతిని సంతరించుకున్నాయన్నారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, గ్రామశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్,వార్డు మెంబర్ రెడ్డిపల్లి



మనోహర్,పెద్ది ఫౌండేషన్ చైర్మన్ పెద్ది బాలనర్సింహగౌడ్,గౌడసంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, రాచకొండ యాదయ్య,అంతటి నాగేష్, ఆలయ పూజారి పెంద్యాల శివప్రసాద్‌శర్మ, ఆలయ అధ్యక్షులు యర్కల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా చిన్ననాటి మిత్రులు

*కట్టంగూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

వారంతా చిన్ననాటి స్నేహితులు...కలిసి మెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకోని బృందంగా ఏర్పడి చేయి చేయచి కలిపి చైతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈమేరకు నగుదును సేకరించి మిత్రుడికి కొంక ప్రవీణ్‌కుమార్ సార్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు.వివరాలోకి వెలితే కట్టంగూర్ మండలకేంద్రానికి చెందిన చౌగోని శంకర్‌గౌడ్ అనారోగ్య కారణంగా చిన్నవయస్సులో మన నుంచి దూరం కావడం, వారి కుటుంబం ఆర్ధికంగా ఇబ్బంది పడుతుందని తెలిసి ఎంతో కొంత ఆర్ధికంగా సహాయం చెయ్యాలని భావించిన వెంటనే త్వరగా స్పందించి స్నేహితుని కుటుంభానికి ఎవరి స్తోమతలో ఉన్నంత వారు వారి కుటుంభానికి మేమున్నాం అని ఈరోజు స్నేహితులందరూ కలిసి



వాళ్ళ కుటుంబానికి, శంకర్ కూతురు చౌగోని లిఖిత పేరు మీద చేసిన రూ.80వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను,అమౌంట్ రూ.3,500తో నిత్యావసర సరుకులను అందజేశారు.ఈకార్యక్రమంలో సామాజికవేత్త కొంక ప్రవీణ్‌కుమార్, మిత్ర బృందం కటికం వెంకటేష్, పోగుల మురళి,ముక్కాముల అశోక్,ఏర్పుల తిరుమలేష్, శ్రీను,యాదగిరి, సురేష్, మురళి,విజయ, మహేశ్వరం పవణ్,యర్కల వాసు, శ్రీను, తిరుమలేష్, అశోక్‌యాదవ్, లింగస్వామి,నరేందర్,యాదగిరి, సతీష్, శ్రీకాంత్, శివ, బాలనర్సి, వెంకటేష్, రామకృష్ణ, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## ఆడపిల్లల తల్లిదండ్రులకు భరోసా కళ్యాణలక్ష్మి

*మాడ్గులపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం కింద పేదింటి ఆడపడుచుల వివాహాల సందర్భంగా అందజేస్తున్న ఆర్థిక సహాయం తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని తోపుచర్ల ఎంపిటిసి కత్తి కనకారెడ్డి అన్నారు. ఆదివారం తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపుదాసు లక్ష్మమ్మ బొప్పని పద్మలకు కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్లుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ పది కాలాల పాటు అధికారంలో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వల్లపుదాసు యాకోబు, గున్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఏరెడ్ల అంజిరెడ్డి, గడ్డం శ్యాంసుందర్‌రెడ్డి, వల్లపుదాసు రవి, వేముల కాశయ్య, బొజ్జ శ్రీనివాస్, రాచూరి అంజయ్య, వల్లపుదాసు వెంకన్న పాల్గొన్నారు.

## మైక్రో పైలేరియా సర్వే

*నడిగూడెం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



బోదవ్యాధి రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్యాధికారి లక్ష్మి ప్రసన్న, రత్నవరం సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రత్నవరంలో మైక్రో పైలేరియా లార్వా సర్వే త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో ప్రజల నుండి పూత నమూనాలను సేకరించారు. 50మంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సర్వే చేపట్టారు. బోదవ్యాధి నిర్మూలనకు తీసుకోవలసిన చరయ్యలను సూచించారు. ఈ కార్య క్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారి బాలుడ్ని ఆశీర్వదించిన ఎంపి కోమటిరెడ్డి

*కట్టంగూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు యర్కల లక్ష్మణ్‌గౌడ్ మేన మామ ఐతగోని సత్యనారాయణగౌడ్‌రేణుక దంపతుల ద్వితీయ పుత్రుడు ఐతగోని సంకీర్త్‌గౌడ్ జన్మదిన వేడుకలకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కట్టంగూర్‌లో జరిగిన ఈకార్యక్రమానికి విచ్చేసిన ఎంపి కోమటిరెడ్డి చిన్నారి బాలుడ్ని ఎత్తుకొని మంచి భవిష్యతులోకి రావాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున యువత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో సెల్ఫీలు దిగారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, యర్కల లక్ష్మణ్‌గౌడ్, వెలుగూరి మంగమ్మ, ఐతగోని వెంకన్నగౌడ్, ఐతగోని రాములుగౌడ్, ఐతగోని శివప్రసాద్, చింటూ, జనగాం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులపై రౌడీషీట్లు ఎత్తివేయాలి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 26:*



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగంగా ఉద్యమంలో మాపై అక్రమంగా రౌడీషీట్‌లు చేశారని వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా మున్సిపాల్ కౌన్సిలర్ల చైర్మన్ వర్ర వెంకట్‌రెడ్డి సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని హైదరాబాద్‌లో వారి నివాసంలో కలిసి తమ అవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికే మానసికంగా, అర్ధిఖంగా చితికిపోతున్నామని, రౌడీషీట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. అదే విధంగా బీఅర్ఎస్ పార్టీలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాల గురించి మంత్రికి వివరించారు.


## నేడు హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణస్వీకారం

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 26:*

హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణస్వీకారం హాలియా లక్ష్మి నర్సింహా గార్డెన్స్‌లో సోమవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనాధరాజు అదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, తదితర ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. నూతన చైర్మన్‌గా జువ్వాజి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌గా అడెపు రామలింగయ్య, డైరెక్టర్లుగా పొదిల శ్రీనివాస్, బూడిద హరికృష్ణ, పగిడిమర్రి మరియమ్మ, పోషం శ్రీనివాస్‌గౌడ్, ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, సురభి రాంబాబు, రమావత్ రాజేష్‌నాయక్, సయ్యద్ మస్తాన్, సపావట్ హరిసింగ్, జటావత్ చందర్, ముప్పారపు శేఖర్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## నూతన వధూవరులను అశీర్వదించిన ఎమ్మెల్సీ

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 26:*



అనుముల మండలం వీర్లగడ్డతండా సర్పంచ్ సంధ్యరామునాయక్ సోదరుడు కేశవరావునాయక్ మౌనికల వివాహ్ రిసెప్షన్‌కు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరయ్యారు. వధూవరులను అశీర్వదించారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం, కొరివేనిగూడెం సర్పంచ్ వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తిమ్మాపురం సర్పంచ్ రవీందర్‌రెడ్డి, జిల్లా బీఅర్ఎస్ నాయకులు బాబురావునాయక్, బాలునాయక్, మనాది శేఖర్‌యాదవ్, అబ్దుల్ హాలీం, జలీల్, రమేష్‌నాయక్, మగ్బూల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ



***నడిగూడెం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త***

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కోదాడ ఎమ్మెల్యేబొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని సిరిపురం, నారాయణపురం, కాగిత రామచంద్రాపురం గ్రామాలలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఇంటింటి వెళ్లి పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సిఎం సహాయనిధి, డబల్ బెడ్ రూం ఇండ్లు, రైతుబంధు, దళితబంధు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆస్పత్రులలో కెసిఆర్ కిట్లను కూడా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, నాగేందర్‌రెడ్డి, మొక్క లక్ష్మీవీణ భిక్షపతి , చంద్రయ్య, ఎంపిటిసిలు గార్లపాటి మాలతి శ్రీ నివాసరెడ్డి, నర్సిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పుట్ట రమేష్, దేవబత్తిని వెంకటనర్సయ్య, నాయకులు పాలడుగు ప్రసాద్, అనంతుల ఆంజనేయులు, బడేటి చంద్రయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, జలీల్, ఈదయ్య, చలపతి, శ్రీహరి పాల్గొన్నారు.

# కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

## -రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి

***మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త***

బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే వెన్నుదనులని వారి సంక్షేమం కొరకు పార్టీ అన్ని వేళాల అండదండగా ఉంటుందని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త కుంచం రమణమ్మ కొద్దికాలం క్రితం రోడ్డు ప్రమాదంలోమృతి చెందని, పార్టీ సభ్యత్వ పొందిన అమె కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ప్రమాదభీమా పథకం నుండి రూ.2లక్షల విలువ గల చెక్కును అమె కుమారుడు వినోద్‌కు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో నియోజకవర్గ అభివృద్ధితో పాటు పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడంలో తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ సంజీవరెడ్డి , మాజీ సర్పంచ్ చింతరెడ్డి రవీందర్‌రెడ్డి , పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అంజనేయులు, నాయకులు కొండేటి రవి, నాగరాజు పాల్గొన్నారు.

# గిరిజన సంఘం రాష్ట్ర మూడో



***మిర్యాలగూడ అర్బన్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త***

మార్చి 1,2,3 తేదీల్లో మిర్యాలగూడలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలు విజయవంతం చేయాలని అహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. అదివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ పట్టణ జనరల్ బాడి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మార్చి 1న హనుమాన్‌పేట ప్లైఓవర్ బ్రిడ్జి నుండి ఎన్ఎస్‌పి క్యాంపు వరకు భారీ ప్రదర్శన ద్వారా ర్యాలీ అనంతరం మద్యాహ్నం బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభకు మాజీ ఎంపి అదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకారత్, మాజీ ఎంపి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపి అదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ అధ్యక్షులు మీడియం బాబురావు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ధర్మానాయక్, శ్రీరామ్‌నాయక్‌లతో పాటు జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. మార్చి 2, 3 తేదీల్లో ప్రతినిధుల మహాసభ ఎఆర్‌సిఫంక్షన్‌హాల్‌లో జరుగుతుందని, దీనికి రాష్ట్ర నలు మూలాల నుండి సుమారు 1000 మంది ప్రతినిధులు హాజరువుతారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లు గౌతమ్‌రెడ్డి , పాండు, గాదె పద్మ, పరుశురాములు, మంగారెడ్డి , నాగమణి, సత్యనారాయణరావు, యాదగిరి, ఊర్మిల తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేకుంటే వాహనాలు నడిపితే సీజ్

## -మిర్యాలగూడ ఒన్‌టౌన్‌సిఐ రాఘవేంద్ర

***మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త***




ధ్రువపత్రాలు లేకుండా నడుపుతున్న 25 ద్విచక్రవాహనాలను గుర్తించి సీజ్ చేసినట్లు మిర్యాలగూడ ఒన్‌టౌన్ సిఐ రాఘవేంద్ర తెలిపారు. మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి అదేశాల మేరకు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో స్పెషల్‌డ్రైవ్ చేపట్టి నెంబర్‌ప్లేట్ లేకుండా నడుపుతున్న 25మంది వాహనాలను గుర్తించి వారి మోటార్‌వెహికల్‌లను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. వాహనాలు నడుతున్న ప్రతి ఒక్కరూ వాహనం డాక్యుమెంట్స్‌ని తమ వెంట ఉంచుకోవాలని, వాహనానికి నెంబర్ ప్లేట్ తప్పని సరిగా కలిగి ఉండాలన్నారు. నెంబర్ ప్లేట్ లేనివ వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సుధీర్‌కుమార్, శివతేజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుర వీధుల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత

***మేళ్ళచెరువు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త***

స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో ఆదివారం జరిగిన పాలకవర్గ సమావేశంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి మాట్లాడుతూ గ్రామ పురవీధుల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వీధిలైట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పల్లె ప్రకృతివనం, హరితహారం, మొక్కలను పెంచేందుకు శ్రద్ధగా నీరు పోయాలని, చనిపోయిన స్థానం లో వెంటనే మరల మొక్కలు నాటాలని అన్నారు. గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో అన్ని వార్డుల సభ్యులు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరానికి

## రూ.26 వేలు విరాళం

***నడిగూడెం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త***



స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికిగాను దాత ముందుకు వచ్చి ఆదివారం విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన పందిరి శ్రీనివాసరెడ్డి కవిత దంపతులు వారి కూతురు ఉద్విత రూ. 26,111లు విరాళంగా అందజేసినట్లు ఆలయకమిటి అధ్యక్షులు మండవ వెంకటేశ్వరంరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల క్రిష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు.

# నేడు ఉచిత వైద్య శిబిరం

***త్రిపురారం,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త***

మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈనెల 27న సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదివారం స్థానికంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అపోలరీచ్ అధ్వర్యంలో ఉదయం 9గంటల నుండి 4గంటల వరకు స్త్రీలకు సంబంధించి, జనరల్, ఉపిరితిత్తులు,షుగర్, అధిక రక్తపోటు సమస్యలపై అనుభవం ఉన్న వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.


# కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

## -రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి





***మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త***

బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే వెన్నుదనులని వారి సంక్షేమం కొరకు పార్టీ అన్ని వేళాల అండదండగా ఉంటుందని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త కుంచం రమణమ్మ కొద్దికాలం క్రితం రోడ్డు ప్రమాదంలోమృతి చెందని, పార్టీ సభ్యత్వ పొందిన అమె కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ప్రమాదభీమా పథకం నుండి రూ.2లక్షల విలువ గల చెక్కును అమె కుమారుడు వినోద్‌కు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో నియోజకవర్గ అభివృద్ధితో పాటు పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడంలో తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ సంజీవరెడ్డి , మాజీ సర్పంచ్ చింతరెడ్డి రవీందర్‌రెడ్డి , పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అంజనేయులు, నాయకులు కొండేటి రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఈస్‌గాం శివమల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న దేవాలయ హుండీని సోమవారం లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వేణుగోపాల్ గుప్తా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు లెక్కింపు ప్రారంభించనున్నామని హుండీ లెక్కింపు సందర్భంగా ఈస్‌గాం పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## వెంకట్రావ్ పేటలో సీసీరోడ్డు పనులు ప్రారంభం

*సిర్పూర్(టి),ప్రభాతవార్త :*



సిర్పూర్(టి) మండలంలోని వెంకట్రావ్‌పేట్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన 8 లక్షల సీసీ రోడ్డు పనులను సిర్పూర్(టి) కోఆప్షన్ సభ్యులు సయ్యద్ కిజర్ హుస్సేన్, సర్పంచ్ టుస్సే అర్చన, ఉపసర్పంచ్ దౌలత్‌లో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ ధర్మారావు, మెంగాజి, బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత



*జైనూర్,ప్రభాతవార్త :*

సిర్పూర్ యు మండలం నుండి అక్రమంగా కలప తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి శశిధర్ బాబు తెలిపారు. ఆదివారం పక్క సమాచారం మేరకు కలప తరలిస్తుండగా సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించామని బొర్నూరు గ్రామానికి చెందిన ఆత్రం భీంరావు, మేస్త్రం సీతారాం, ఆత్రం లాల్ షావులు సుమారు లక్ష విలువ గల అక్రమ కలప తరలిస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంలో అటవీశాఖ అధికారులు దేవిదాస్,మారుతి,బాలచందర్, హరిత, తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారులపై రౌడీషీట్లు ఎత్తివేయాలి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26:*

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగంగా ఉద్యమంలో మాపై అక్రమంగా రౌడీషీట్లు చేశారని వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా మున్సిపాల్ కౌన్సిలర్ల ఛైర్మన్ వర్ర వెంకట్‌రెడ్డి సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని హైదరాబాద్‌లో వారి నివాసంలో కలిసి తమ ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికే మానసికంగా, ఆర్థికంగా చితికిపోతున్నామని, రౌడీషీట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాల గురించి మంత్రికి వివరించారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న సినీ నిర్మాత దిల్‌రాజు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని ఆదివారం సినీ నిర్మాత దిల్‌రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానాలయంలో శ్రీ స్వామివార్లకు సువర్ణ పుష్పార్చన గావించిన అనంతరం అర్చక స్వాములు వేద ఆశీర్వచనాలు చేశారు. ఆలయ అధికారి రాజు అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందించారు.

## నేడు నమిలలో సత్యసాయి భజన మండలి 46వ వార్షికోత్సవ వేడుకలు

*రాజాపేట ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం నమిత గ్రామంలో సత్యసాయి భజన మండలి ఏర్పాటై 45 సంవత్సరాలు పూర్తి చేసుకుని సోమవారం 46వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 46వ వార్షికోత్సవ వేడుకలకు అందరూ హాజరుకావాలని కోరారు. ఉదయం నుంచి రాత్రి వరకు కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు.



## తెలంగాణ క్రీడ ప్రాంగణాన్ని ప్రారంభించిన సర్పంచ్ తిరుమల రమేష్

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన క్రీడ ప్రాంగణాన్ని ఆదివారం సర్పంచ తిరుమల రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం



క్రికెట క్రీడాకారుల కోసం సర్పంచ తిరుమల రమేష్ స్వంత నిధులతో క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపసర్పంచ్ వీరవెల్లి శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు తొల్పునూరి సురేష్, మారపాక శంకర, మొగిలిపాక లక్ష్మిశంకర్, కెప్టెన్ మొగిలిపాక కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం చూసిన బండి సంజయ్‌కి మతిభ్రమించింది: సట్టు

*రాజాపేట ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి మతిభ్రమించినట్లు మాట్లాడుతున్నారని తెలంగాణ రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ విమర్శించారు. ఆదివారం ఆయన రాజాపేటలో మీడియాతో మాట్లాడారు. యాదాద్రి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి రూ.వేలకోట్లు కేటాయిస్తే అటిట విషయాన్ని అభినందించాల్సింది పోయి రియల్ ఎస్టేట్ కోసం చేశారని బండి సంజయ్ వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట టిఆర్ఎస్ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఎర్రగోకుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక ముగ్దుం షావలి దర్గా ...... ఎమ్మెల్యే రవీంద్రకుమార్



*ఫోటో:1చందంపేట,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:*

మతసామరస్యానికి ప్రతీక ముగ్దుం షావలి దర్గా అని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం చందంపేట మండల కేంద్రంలో ముగ్దుం షావలి దర్గా ఉర్సు సందర్భంగా ఎమ్మెల్యే గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్గా ఎంతో ప్రాముఖ్యత కలిగిఉందని , కోరిన కోరికలు తీర్చే దర్గా అని అన్నారు. దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి,రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, స్థానిక సర్పంచ్ గోనుల కవిత అనంతగిరి, కేతావత్ శంకర్ నాయక్, రమావత్ మోహన్ కృష్ణ, బొల్లు రామకృష్ణ, గోనుల శివ ,బొడ్డుపల్లి కృష్ణ, శ్రీశైలం,సోను, కరిముల్ల, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ స్వామివారికి బంగారు అభరణాన్ని బహూకరించిన నిజాం కుటుంబ సభ్యులు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*




యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం తరువాత మొదటిసారి శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించుచున్న సందర్భంగా నిజాం కుటుంబము తరఫున ప్రిన్సెస్ బేగం సాహిబ ఎస్రా బిర్గన్ ఆదివారం బంగారు హారమును వైటిడిఏ వైస్ ఛైర్మన్ కిషన్ రావు ద్వారా ఆలయ కార్యనిర్వాహణాధికారి గీతకు ప్రధాన ఆలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బంగారు ఆభరణానికి మొదటగా ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి శ్రీ స్వామివారికి అలంకరించారు. 67 గ్రాముల బరువున్న ఈ హారం సుమారు నాలుగు లక్షల విలువ ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ దోర్బల భాస్కర శర్మ, ఆలయ అధికారులు సురేందర్‌రెడ్డి, రఘు, అర్చకులు పాల్గొన్నారు.

## ధార్మిక, సంగీత, సాహితీయ మహాసభలు ప్రారంభం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



శ్రీలక్ష్మీ నరసింహ స్వామీ వారి వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా ఆదివారం ధార్మిక సంగీత సాహితయ మహా సభలను ఆలయ అనువంశిక ధర్మకర్త లక్ష్మీ నరసింహ మూర్తి, కార్యనిర్వహణ అధికారి గీత, డీఈఓ దోర్బల భాస్కర్ శర్మ, ఈవోలు రామ్మోహన, జూసెట్టి కృష్ణ, గట్టు శ్రవణ్‌కుమార్‌గుప్తా, గజ్వేల్ రమేష్‌బాబు, సురేందర్‌రెడ్డి, శ్రవణ్, వెంకటేశం, అధికారులు పాల్గొన్నారు.

## ఆలయ నూతన కమిటీని సన్మానించిన ఏఎంసి చైర్మన్

వెల్గటూర్,ప్రభాతవార్త :

వెల్గటూర్ మండలం కేంద్రంలోని శ్రీ రామ భక్త ఆంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఇటీవల ఎన్నుకున్నారు.ఆలయ చైర్మన్ మెరుగు నరేష్‌గౌడ్,కోశాధికారి జూపాక కిరణ్,గౌరవ అధ్యక్షులు పెద్దూరి భరత్‌కుమార్,ప్రధాన కార్యదర్శి గుమ్ముల సతీష్‌లను వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఆదివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెరుగు మురళిగౌడ్,ప్యాక్స్ చైర్మన్ గోళి రత్నాకర్,బి.రామస్వామి,పెద్దూరి భరత్‌కుమార్,జూపాక కుమార్,బుసర్తి గంగారాం,రంగు తిరుపతిగౌడ్,గుండ జగదీశ్వర్,గోళి సత్యనారాయణ,ఎర్రోళ్ల మహేష్,గుమ్ముల వెంకటేష్,గట్ల రాజేంధర్,నక్క సురేష్,కస్తూరి వినోద్,పంబల సతీష్,బందెల రమేష్,మద్ది మురళి,సాకాని శ్రీనివాస్,జైశెట్టి కాశీరాం ప్రసాద్,జైశెట్టి రామకృష్ణ,రంగు మనిదీప్,పందిరి వెంకటేష్,కొప్పుల ప్రవీణ్,సంకోజు నరేష్,గాలిపెల్లి మహేష్,ఆలయ అర్చకులు వకులాభారణం నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ముక్కెర లక్ష్మణ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితులను స్థానిక వార్డు సభ్యుడు మహేష్ ద్వారా తెలుసుకున్న మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన భవాని టెంట్‌హౌజ్ యాజమాని ముస్కెర రాకేష్ ఆదివారం 50కెజిల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మ్యాకల మహేష్, వానం రాకేష్, కంటే అజయ్, భారతపు దేవేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## మంథని గాన గంధర్వుడు గంగా రాజు మృతి

మంథని - ప్రభాతవార్త

మంథని గాన గంధర్వునిగా పేరుగాంచిన గంగా రాజు (65) శనివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఆధ్యాత్మిక కే ం ద్రంగా ప్రసిద్ధి గాంచిన మంథని పట్టణంలోని దేవాల యాల్లో భజన కార్యక్రమాలు జరిగినను, సాంస్కృతి, జానపద కార్యక్రమాలు జరిగినా గంగా రాజు లేనిది జరిగేవి కావు. ప్రతి కార్యక్ర మంలో గంగా రాజు గానం వినపడాల్సిందే. ఆయన పాడిన జానపద, సినీ, భక్తి పాటలు ఇప్పటికి మంథని ప్రజలు మరిచిపోలేరు. గంగా రాజు పాడిన పాటల్లో దిగిరా దివినుంచి భువికి దిగిరా అనే పాటకు భక్తులు మంత్రముగ్ధులైయ్యేవారు. పట్టణంలోని శ్రీ లక్ష్మినారాయణస్వామి దేవాలయం చైర్మగా పనిచేసిన గంగా రాజు దేవాలయం అభివృద్ధి కోసం ఎన్ఆర్ఐ ల ద్వార విరాళాలు సేకరించి అభివృద్ధి పనులు నిర్వహించారు. గంగా రాజు మృతిపట్ల పట్టణంలోని అనేక మంది తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు.

## వాకర్స్ అసోషియేషన్ అధ్యక్షునిగా శ్రీనివాస్

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణ వాకర్స్ అసోషియేషన్ అధ్యక్షునిగా మోతుక్కూరి శ్రీనివాస్‌ను ఆదివారం వాకర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకునా న్నరు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్ స ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో ప్రధానకార్యదర్శిగా తాటి సమ్మయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా ఇసంపల్లి కొమురయ్య,సహాయకార్యదర్శిగా కమ్మగోని రవికుమార్‌గౌడ్, కోశాధికారిగా కొమురవెల్లి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బిజెపి ప్రభుత్వమే

### -ప్రజా గోస-బిజెపి భరోసాలో బిజెపి శ్రేణులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని సిర్పూర్, నడికుడ మల్లాపూర్ మండల బూత్ 72,73,74,75 శక్తి కేంద్రం ఇంచార్జి తోట రమేష్, బూత్ అధ్యక్షుడు రేగుంట సాయికుమార ; నల్ల శేఖర్, బండారి నరేష్, బండ్ల నరేష్‌ల ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి స్ట్రీట్ కార్నర్ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్య నారాయణ గౌడ్ సమక్షంలో ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి భరోసా జిల్లా కో ఆర్డినేటర్ సాంబారి ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జి డా.జెఎన్. వెంకట్, రాష్ట్ర నాయకురాలు తుల ఉమాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో జరిగిన వైఫల్యాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది ఖచ్చితంగా బిజెపి ప్రభుత్వమేనని ప్రజలకు భరోసా ఇచ్చారు. సమావేశంలో పాల్గొన్న అందరితో బిజెపి పోరాటానికి మద్దతుగా 6359 119 119 నెంబర్‌కి మిస్ కాల్డ్ ఇప్పించారు. రండి కదలిరండి బిజెపితో భుజం కలపండి అభివృద్ధికై అడుగు వేయండి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సయ్య, పోశెట్టి, క్రాంతి, మహేష్, తిరుపతి, ప్రవీణ్, కార్యకర్తలు, బూత్ కమిటి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాదం బారిన పడకుండా మిషన్ భగీరథ గుంతలను పూడ్చివేయాలి

### -తవ్విన గుంతలను పూడ్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు
### -మార్కాజి ఇంతేజామి కమిటి పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని పలు చోట్ల మిషన్ భగీరథ పైప్‌లైన్ నిమిత్తం తవ్విన గుంతలను సంబంధితాధికారులు ప్రజలు ప్రమాదం బారిన పడక ముందే పూడ్చివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని మార్కాజి ఇంతేజామి కమిటి పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా ఆధికారులను కోరారు. ఆదివారం పట్టణంలోని అంగడి బజార్‌లోని కబ్రస్థాన్ వద్ద ఏర్పడిన మిషన్ భగీరథ గుంతపై పూడ్చివేత పనులను ఖుతు బోద్దిన్ పాషా పరిశీలించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటింటికి త్రాగు నీరు అందించాలని ఉద్దేశంతో చేపట్టిన మిషన్ భగీరథ పథకం అధికారులకు కాసులు కురిపి స్తుందని, పట్టణంలో ఎక్కడ చూసినా భగీరథ కలెక్షన్ల పేరిట గుంతలను తవ్వుతూ వాటిని పూడ్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పట్టణ ప్రజలు ప్రమాదాల బారిన పడుతు న్నారు. ఇట్టి గుంతలపై మున్సిపల్ కార్యాల యంలో ఫిర్యాదు చేస్తే మిషన్ భగీరథ ఆధికారులకు మున్సిపల్ అధికారులు ఎన్నిసార్లు గుంతలను పూడ్చివేయాలని సూచించిన పట్టించు కోవడం లేదని సమాధానం ఇస్తున్నారాన్నారు. ఇట్టి గుంతలను పూడ్చే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు.



## ఎస్‌బిఐ సేవలను సద్వినియోగం చేసుకొండి

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఎస్‌బిఐ సేవలను కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని మంథని స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా వ్యవసాయ అభివృద్ధి శాఖ చీఫ్ మేనేజర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కాకర్లపల్లి, అక్కెపల్లి, సూరయ్యపల్లి గ్రామాల్లోని స్టేట్‌బ్యాంక్ వినియోగదారులకు డిపాజిట్లపైన అవగాహన సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యంత నమ్మకమైన బ్యాంకుగా స్టేట్‌బ్యాంకు కొనసాగుతుందని ఈ బా ్యంకులో ఫిక్స్‌డిపాజిట్లపైన అత్యధిక వడ్డీని ఇస్తున్నామని 400 రోజుల డిపాజిట్‌పై 7.1వడ్డీని ఇస్తున్నామని వృద్దులకు ప్రత్యేకంగా 7.6శాతం వడ్డీని ఇస్తున్నామని ఆయన తెలిపారు.

## ప్రధాని పదవిని త్యాగం చేసిన వీరవనిత సోనియాగాంధీ

### - యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్

మంథని రూరల్ - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రధాన కారణమైన సోనియాగాంధీ ఇక నుండి ప్రత్యక్ష రాజకీయాలనుండి తప్పుకున్నట్లుగా ప్రకటించటం తమకు తీవ్ర భాదగా ఉందని మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. తెలంగాణ తల్లిగా కీర్తించబడుతున్న సోనియా గాంధీ రెండు సార్లు ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన వీర వనిత అని ఆయన పేర్కొన్నారు. యూపిఏ చైర్మన్ గా ఉన్న సమయంలో దేశంలో ఉపాధిహామి పథకం, ల్యాండ్ అకి ్వయేషన్, ఆర్‌టిఐ, ఆహారభద్రత చట్టం, రైతు రుణమాఫీ, ఆధార్‌కార్డులాంటి అనేక పథకాలను అమలు చేసేవిధంగా చూశారని ఆయన పేర్కొన్నారు. సోనియా గాంధీ తిరిగి ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగేవిధంగా భగవంతుడు ఆమెకు ఆలోలచన కల్పించాలని ఆయన కోరారు.

## దాతృత్వం చాటుకున్న నాయకులు

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన దీటి మల్లయ్య ఇటీవల ప్రమాదవశాత్తూ మృతిచెందగా ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి పలువురు నాయకులు దాతృత్వం చాటుకున్నారు. ఎంపీపీ జనగామ శరత్‌రావు రూ.5 వేలు, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్ రూ.5 వేలు, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేశ్ రూ.5 వేలు, బండారి సత్తయ్య, బండారి రమేశ్ రూ.5 వేలు, మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు దేవయ్య, బాలయ్య, రాములు, దీటి బాలయ్య, ముస్తాబాద్ పట్టణ రజక యువ యూత్ గౌరవ అధ్యక్షులు దీటి నర్సింలు, అధ్యక్షులు దీటి రాజు, రజక సంఘం సభ్యులు ఎల్లయ్య, టి.యాదగిరి, ఎం.రాజు, శ్రీకాంత్, టోనీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 26:**

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అదివారం హాలియా మున్సిపాలిటీలోని 5వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి పనులను, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హాలియా మున్సిపాలిటీకి ప్రత్యేకంగా కేటాయించిన నిధులకు సంబంధించి అభివృద్ధి పనులు ఏవిధంగా జరుగుతున్నాయని పర్యవేక్షిస్తూ ప్రజా సమస్యలను విని అక్కడిక్కడే అధికారులతో మాట్లాడి సమస్యను పరిస్కరించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజా సమస్యల మీద అభివృద్ధి మీద పర్యవేక్షిస్తానని ఈసందర్భంగా ఎమ్మెల్యే భగత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, పట్టణ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, బీఆర్ఎస్ నాయకులు ఎంకోటి బాలకృష్ణ,



సురభి రాంబాబు, సైదాచారి, కొండేటి అశోక్, బుర్రి మొగులయ్య, సాయి, అనిల్, అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారిగా జిల్లాకు ఫుడ్‌సేఫ్టీ మొబైల్ లాబరేటరీ

## పరిశీలించిన ఎమ్మెల్యే కంచర్ల

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ మొబైల్ ఫుడ్ లాబరేటరీ మొట్టమొదటిసారిగా మన నల్గొండ జిల్లా కు రావడం ఎంతో సంతోషకరమని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొనారు. ఆదివారం ఆయన పట్టణంలోనికి వచ్చిన మొబైల్ ల్యాబ్ నిశితంగా పరిశీలించి దాని యొక్క ఉద్దేశం మరియు ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. నల్గొండ జిల్లా ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని అందించడానికి ఉద్దేశించబడిన మొబైల్ ల్యాబ్ ను పరిశీలించి ల్యాబ్ లో వివిధ రకాల ఆహార పరీక్షలకు సంబంధించిన పరికరాలను, మొబైల్ ల్యాబ్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడే ఫుడ్ టెస్ట్ చేసి వినియోగదారులకు, వ్యాపారులకు, అవగాహన కల్పించడానికినిరంతర ఆహార తనిఖీకొరకు మన జిల్లాకు వచ్చిన మొబైల్ ల్యాబ్‌ను నిన్న, ఈరోజు రెండు రోజులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తిప్పుతూ ఆహార పరీక్షలు చేస్తూ కొన్ని ప్రముఖ పాల తయారీ కేంద్రాలు, మరియు విడిగా లభించే కొన్ని పాలు మరియు పాల ఉత్పత్తులను పరీక్షించి పాల నమూనాలను సేకరించారు. ఈతనిఖీల్లో జోన్5 అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి, నల్లగొండ,యాదాద్రి ఫుడ్ సేఫ్టీ అధికారి పి.స్వాతి, యాదాద్రి,భువనగిరి జిల్లా ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ సుమన్, కల్యాణ్ పాల్గొన్నారు.





# చట్టాలపై అవగాహనకే న్యాయ సదస్సులు

**చందంపేట, ఫిబ్రవరి26,ప్రభాతవార్త:**

ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడానికి న్యాయ సదస్సులు నిర్వహిస్తున్నామని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జస్టిస్ పి. నవీన్‌రావు, పోర్టు పోలియో నల్లగొండ జడ్జి కె.లక్ష్మణ్‌లు పేర్కొన్నారు. ఆదివారం నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర జిల్లా మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో వారు పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ న్యాయ విజ్ఞాన సదస్సులలో చట్టాలపై అవగాహన కల్పించడానికి నేరుగా ప్రజల వద్దకు వస్తున్నామని, చట్టం ముందు అందరూ సమానులేనని, కోర్టుల్లో కేసుల్లో కొట్లాడలేని వారికి ఉచిత న్యాయ సహాయ సదస్సు పెడుతున్నామన్నారు. చట్టాలపై ప్రజల్లో అవగాహన లోపం వల్లే నేరాలకు పాల్పపడుతున్నారని,క్రయ విక్రయాలు, లావాదేవీలలో మోసాలకు గురవుతూ వివాదాలలో ఇరుక్కుని ఆస్తులకోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. కల్తీ విత్తనాల వల్ల రైతులునష్ట పోయిన క్రమంలో పరహారం పొందడానికి వీలుగా వినియోగదారుల హక్కుల గురించి చైతన్యం తెస్తున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి వీలున్నక్రిమినల్ కేసులతో పాటుఅన్ని సివిల్ కేసులను వాయిదాలతో నిమిత్తం లేకుండా ఇరువర్గాలు రాజికి వస్తే వాటిపై తుది తీర్పు నిస్తున్నట్లు తెలిపారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకుంటే ఉభయులు విజయం సాధిస్తారని ,కేసుల సంఖ్య తగ్గి ప్రభుత్వంపై భారం తగ్గుతుందన్నారు. ఉచితంగా అందించే సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పోడు భూముల సమస్య చాలా తీవ్రంగా ఉందన్నారు. 2005కంటే ముందు వ్యవసాయం చేస్తున్నవారికి త్వరలోనే పట్టాలిస్తామన్నారు. చెట్లనరికే కార్యక్రమాన్ని చేయవద్దని,ఆడపిల్లలకు 18,మగవారికి 21సంవత్సరాల తరువాతనే వివాహాలు జరిపించాలన్నారు.ముఖ్యంగా మండలంలో ఆడ శిశువులను అమ్మడం లేదా చంపేయడం లాంటి దురదృష్ట సంఘటనలు జరుగుతున్నాయని తమ దృష్టికి వస్తున్నాయని,అలాంటి సంఘటనలపై చట్టం తీవ్రంగా శిక్షిస్తుందని హెచ్చరించారు. గ్రామాలలో లిక్కర్ సారా




బందు పెట్టాలని,లేకుంటే జైలు శిక్ష తప్పదని అన్నారు. అసైన్డ్ భూమి విక్రయానికి చట్టం అంగీకరించదని, తెల్ల కాగితం రాసుకుని భూమి క్రయ విక్రయాలు చేస్తున్నారని ఇలాంటివి చట్ట విరుద్ధమని ప్రభుత్వం ఇచ్చిన భూమిని జీవితకాలం సాగుచేసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ అపూర్వ రావు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధమన్నారు. తల్లి దండ్రులుబాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలపై హెల్ప్ లైన్ ద్వారా తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ జగ్జీవన్ కమార్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, నల్లగొండ బార్ అసోసియేషన్ దేవరకొండ అధ్యక్షులు రామశంకర్, ఉపాధ్యక్షులు ఉమా శంకర్, సురేష్ కుమార్, గాజుల అంజనేయులు, జగదీష్ , ఉప్పల రమేష్,షోకాజ్‌అలీ, సిహెచ్ అశోక్, శ్రీకాంత్, శంకర్, గణేష్, ఎర్ర కృష్ణ, కిషన్, రాజశేఖర్, ఆంజనేయులు, దేవరకొండ డిఎస్పీ నాగేశ్వర్‌రావు, సిఐ.పరుషురాం, జెడ్‌పిటిసి కేతావత్ బాలు నాయక్, ఎంపిపిలు బానవత్ పద్మ హనుమనాయక్, పార్వతిచందునాయక్,గ్రామ సర్పంచ్ అంజయ్య, ఎంపిటిసి కోతి యుగందర్‌రెడ్డి, బిక్కు నాయక్,పాపా నాయక్, వివిద శాఖల అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డులు పొందిన తండ్రి కూతురు

**గరిడేపల్లి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



సమాజసేవలో విశేషమైన సేవలందించిన గరిడేపల్లి మండలం కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన పగడాల శ్రీను, అతని కూతురు పగడాల ప్రణవిలకు జాతీయ అవా రు ్డ వరించింది. జిసిఎస్ వల్లపురి ఫౌండేషన్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన స్వామి వివేకానంద లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు 2023 విశిష్ట సమాజసేవలందించిన పలువురికి ఈఅవార్డులు ప్రధానం చేశారు. దీనిలో భాగంగా కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన పగడాల శ్రీను,పగడాల ప్రణవిలు సమాజసేవలందించిన దానికి గుర్తుగా స్వామి వివేకానంద లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును జిసిఎస్ వల్లపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి హైదరాబాద్‌లో మాజి కేంద్రమంత్రి తెలంగాణ రా ష్ట్ర ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వేణుగోపాలచారి,దైవాజ్ఞశర్మ చేతుల మీదుగా ఈ అవార్డులను పొందారు. కల్మల ్చెర్వు గ్రామానికి ప్రతిష్ట తెచ్చిన పగడాల శ్రీను కుటుంబాన్ని మండలంలోని పలువురు నాయకులు, పెద్దలు అభినందించారు. పాటు 162మంది పాల్గొన్నారు.